

సీఐడీ పిటిషన్ తిరస్కరణ

బెంగళూరు, జూన్ 10(ఆంధ్రజ్యోతి): ఆర్సీబీ విజయోత్సవం వేళ తొక్కిసలాటలో నిందితులను కస్టడీకి కోరుతూ సీఐడీ అధికారులు దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. నిందితులు ఆర్సీబీ మార్కెటింగ్ హెడ్ నిఖిల్ సోసలె, సునిల్ మాథ్యూ, కిరణ్, శమంత్‌ను మంగళవారం ఒకటో ఏసీజేఎం కోర్టులో హాజరు పరిచారు. పెండింగ్‌లో ఉన్న పిటిషన్లు పరిష్కారమయ్యేంతవరకు కస్టడీకి కోరరాదని హైకోర్టు సూచించింది. దీంతో కస్టడీకోసం కోరుతూ సమర్పించిన పిటిషన్‌ను సీఐడీ అధికారులు వాపసు తీసుకున్నారు. నిందితులను తిరిగి పరప్పన అగ్రహార జైలుకు తరలించారు.

కులగణన.. రద్దు..!





ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతున్న సీఎం సిద్దరామయ్య, డీసీఎం డీకే శివకుమార్ తదితరులు

- పాతనివేదికకు ప్రభుత్వం మంగళం
- అన్నివర్గాలు సంతృప్తి చెందాల్సిందే..
- మరోసారి లెక్కింపునకు అధిష్టానం ఆదేశం
- రేపటి కేబినెట్‌లో గడువుకు తీర్మానం

- పదేళ్లు సాగదీసి రూ.160 కోట్లు ఖర్చు చేసి...
- కాంగ్రెస్ సర్కారుపై మండిపడుతున్న ప్రతిపక్షాలు

బెంగళూరు, జూన్ 10(ఆంధ్రజ్యోతి): కోట్లాది రూపాయలు ఖర్చు , ఎందరో అధికారుల వ్యయప్రయాసలు, మేమే ఏదో ఘనకార్యం చేశామని సిద్దరామయ్య చెప్పుకున్న కులగణన బుట్టదాఖలయ్యింది. పాత గణన పక్కన పడేసి మరోసారి సర్వే చేపట్టాలని అధిష్టానం ఆదేశించింది. దీంతో ప్రభుత్వం మళ్లీ కులగణనకు సిద్ధమయ్యింది. కులగణన ద్వారా వెనుకబడినవర్గాలలో ఏ సామాజికవర్గంలో ఎంతమంది ఉన్నారు.. వారిలో విద్యావంతులు, ఉద్యోగులు, పేదవర్గాలను నిర్ధారించి వారికి అనుగుణంగా సంక్షేమాలు సౌలభ్యాలు అందించదలిచామని 2015లో ముఖ్యమంత్రి హోదాలో సిద్దరామయ్య ప్రకటించారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా అన్ని కులాల సామాజిక, విద్య, ఆర్థిక పరమైన స్థితిగతులతో సమగ్ర వివరాల కోసం కులగణన జరుపుతామని ప్రకటించారు. ఇలా కర్ణాటక సామాజిక, ఆర్థిక, విద్యా సర్వే 2015ను ప్రారంభించారు. కాంతరాజ్ కమిషన్ ద్వారా సర్వే సమగ్ర సర్వే చేపట్టారు. నెలల వ్యవధిలోనే రాష్ట్రమంతటా ఇంటింటా సర్వే ప్రక్రియ ముగించారు. ఆ తర్వాత క్రోడీకరణ ప్రక్రియ జరిగింది. ఇలా 2017 చివరినాటికి సర్వే ఓ కొలిక్కి వచ్చింది. 2018లో శాసనసభ ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో నివేదికను ప్రభుత్వం స్వీకరించేందుకు సాధ్యం కాలేదు. దీంతో కులగణనకు ఆది నుంచి అడ్డంకులు తగులుతూనే ఉన్నాయని చెప్పవచ్చు.

రూ. 160 కోట్ల ఖర్చు..!

రాష్ట్రంలో కులగణనకు రాష్ట్రప్రభుత్వం రూ.160 కోట్లు కేటాయించింది. 2018లో శాసనసభ ఎన్నికలు రావడం, కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడం తెలిసిందే. బీజేపీకి వందసీట్లు ఉన్నా 13 సీట్లు తక్కువగా ఉండడంతో సంకీర్ణం తెరపైకి వచ్చింది. సీఎంగా కుమారస్వామి పాలన సాగించారు. అయితే రెండు పార్టీల మధ్య విబేధాలు రాకుండా సిద్దరామయ్యను సమన్వయకర్తగా వ్యవహరించారు. అప్పటికీ నివేదిక పూర్తి అయినా కుమారస్వామి స్వీకరించేందుకు వెనుకడుగు వేశారు. ఆ తర్వాత మూడున్నరేళ్లపాటు బీజేపీ ప్రభుత్వం కొనసాగింది. ఏడాదిపాటు యడియూరప్ప, తర్వాత రెండున్నరేళ్లు బసవరాజ్ బొమ్మై సీఎంగా ఉన్నారు. వీరిద్దరూ కూడా కులగణన నివేదిక తీసుకునేందుకు ముందుకు రాలేదు. 2023 శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రావడంతో రెండోసారి సిద్దరామయ్య ముఖ్యమంత్రి అయ్యారు. ఇలా 2024లో అప్పటి బీసీ కమిషన్ చైర్మన్ జయప్రకాశ్ హెగ్డే ప్రభుత్వానికి కులగణన నివేదికను సమర్పించారు. ఆ వెంటనే స్వీకరించేందుకు సీఎం సిద్దరామయ్య కూడా ఆచితూచి వ్యవహరించారు. తాజాగా రెండు నెలలక్రిందట కులగణన నివేదికను ప్రభుత్వానికి బీసీ కమిషన్ అప్పగించింది.



సీఎంకు వినతి పత్రం ఇస్తున్న వీరశైవమహాసభ అధ్యక్షుడు, సీనియర్ ఎమ్మెల్యే శ్యామనూరు శివశంకరప్ప (ఫైల్)

కేబినెట్‌లో స్వీకరణతోనే వివాదం..

కులగణన నివేదికను అమలు చేయాలని భావించిన మంత్రివర్గ సమావేశంలో స్వీకరించారు. ఆ వెంటనే పలువురు మంత్రులు అభ్యంతరం తెలిపారు. వారం రోజులపాటు అధ్యయనం చేయాలని, ఆ తర్వాత కేబినెట్‌లో చర్చిద్దామని నిర్ణయించారు. మంత్రులకు నివేదికలు చేరడంతో అవి ఓపెన్ సీక్రెట్ అనేలా అందరికీ తెలిసిపోయింది. కులాలవారీగా గణాంకాలు బహిరంగమయ్యాయి. రాష్ట్రంలో దశాబ్దాలకాలంగా ప్రాబల్యం కల్గిన సామాజికవర్గాలైన లింగాయత, ఒక్కలిగల జనాభా తక్కువగా ఉన్నారని ఆగ్రహం పెల్లుబికింది. లింగాయత స్వామీజీలు ప్రభుత్వంపై తిరగబడ్డారు. అఖిల భారత వీరశైవ మహాసభ అధ్యక్షుడు, కాంగ్రెస్ సీనియర్ ఎమ్మెల్యే శ్యామనూరు శివశంకరప్ప నేతృత్వంలో సీఎంకు ఓ వినతి పత్రం ఇచ్చారు. తమ సముదాయానికి నివేదికలో అన్యాయం జరిగిందని, ఎట్టి పరిస్థితుల్లోనూ నివేదిక అంగీకరించేది లేదని స్పష్టం చేశారు. ఒక్కలిగ సంఘం అత్యవసరంగా సమావేశమై ప్రభుత్వ తీరును తప్పుబట్టారు. రోడ్డెక్కి ఆందోళన చేయాల్సి వస్తోందని, కర్ణాటక బంద్ చేస్తామని హెచ్చరించారు. ఇలా కులసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన వ్యక్తం కావడంతో, కులగణన నివేదికపై చర్చించేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక మంత్రివర్గ సమావేశం రసాభాస అయ్యింది. డీసీఎం డీకే శివకుమార్ నివేదికను వ్యతిరేకించారు. వీరశైవ లింగాయత సామాజికవర్గానికి చెందిన వారు ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇలా మంత్రివర్గంలోనే అభ్యంతరాలు తెలపడంతో ప్రభుత్వం ఆచితూచి వ్యవహరించాలని భావించింది. బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజికవర్గాలు కులగణన నివేదికను స్వీకరించాలని పట్టుబట్టాయి. కానీ కీలకమైన నేతల అభ్యంతరంతో దాటవేసే ప్రక్రియకకు పూనారు. మంత్రి సతీశ్‌జార్కిహొళి స్పందిస్తూ కులగణన నివేదిక అమలు చేసేందుకు ఏకంగా ఏడాది కావచ్చునేమో అనే అభ్యంతరం తెలిపారు. ప్రతిపక్ష బీజేపీ, జేడీఎస్‌లు వ్యతిరేకం వ్యక్తం చేశారు. ఇలా సాగుతున్న తరుణంలోనే కాంగ్రెస్ నేతలు అత్యవసరంగా సీఎంను హస్తినకు రావాలని ఆదేశించారు. కాంగ్రెస్ నేతలు రాహుల్‌గాంధీ, కేసీ వేణుగోపాల్‌తో చర్చించారు.



కులగణన నివేదికను సమర్పిస్తున్న జయప్రకాశ్ హెగ్డే కమిషన్ (ఫైల్)

అధిష్టానం సూచనలతో మరోసారి...

కాంగ్రెస్ అధిష్టానం కర్ణాటకలో కులగణన సర్వే మరోసారి జరపాలని సూచించింది. గతంలో జరిపిన సర్వేపై వివిధ సామాజికవర్గాలు వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నాయని సూచించారు. ఆ తర్వాత ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ముఖ్యమంత్రి రాష్ట్రంలో కులగణనను మరోసారి జరుపుతామని ప్రకటించారు. గురువారం జరిగే మంత్రివర్గ సమావేశంలో మరిన్ని అంశాలు తీర్మానిస్తామన్నారు. సిద్దరామయ్య ప్రకటనపై ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. గొప్పలు చెప్పుకుని చేపట్టిన సర్వేను సిద్దరామయ్య పక్కన పడేయడం విడ్డూరమంటూ వ్యాఖ్యలు చేస్తున్నారు.

ఫిర్యాదుల వెల్లువ..

అధిష్టానానికి పలు కులసంఘాలు ఫిర్యాదు చేయడంతో మరోసారి కులగణన చేయాలని అగ్రనేతలు సూచించారు. దీంతో రాష్ట్రంలో మరోసారి కులగణన జరగనుందని స్పష్టమైంది. పరోక్షంగా సీఎం సిద్దరామయ్యకు అధిష్టానం నుంచి వ్యతిరేకత వచ్చినట్టయ్యింది. కులగణన నివేదికతోపాటు నలుగురు ఎమ్మెల్సీ అభ్యర్థుల జాబితాను రాజ్‌భవన్‌కు పంపకుండా కట్టడి చేయడం కూడా షాక్ ఇచ్చినట్లయ్యింది


తొక్కిసలాట కేసు సీబీఐకి అప్పగించాలి

- రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ కార్యాధ్యక్షుడు వెంకటస్వామి



ఫ్రీడం పార్కు వద్ద నిరసన తెలుపుతున్న ఆర్‌పీఐ కార్యకర్తలు

బెంగళూరు, జూన్ 10(ఆంధ్రజ్యోతి): ఆర్సీబీ విజయోత్సవాల వేళ తొక్కిసలాటలో 11మంది మృతి చెందిన సంఘటనపై సీబీఐ ద్వారా దర్యాప్తు జరిపించాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ కార్యాధ్యక్షుడు వెంకటస్వామి పిలుపునిచ్చారు. ఫ్రీడంపార్కులో మంగళవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ ఐపీఎల్ టోర్నీలో ఆర్సీబీ జట్టు విజయవంతం జరిగాక ప్రభుత్వం హడావుడిగా విజయోత్సవాలు జరిపిందన్నారు. రాత్రంతా జరిగిన సంబరాల్లో పోలీసులు బందోబస్తులో పాల్గొన్నారన్నారు. విజయోత్సవం అంటే కనీసం ఏర్పాట్లు చేసుకునేందుకు పోలీసులకు అవకాశం ఇవ్వలేదన్నారు. విధానసౌధ వద్ద తోపులాట జరిగిందని, స్టేడియం వద్ద ఏకంగా 11మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. రాష్ట్రపరిధిలోని సిట్, సీఐడీలతో న్యాయం జరుగుతుందనే నమ్మకం లేదన్నారు. సీబీఐ ద్వారా విచారణ జరిపించాలని, మంత్రివర్గం సంఘటనకు నైతిక బాధ్యత వహించాలన్నారు. మృతుల కుటుంబాలకు కోటి రూపాయల పరిహారం ఇవ్వాలన్నారు. నగర పోలీస్ కమిషనర్ దయానంద్‌తోపాటు పోలీసుల సస్పెన్షన్‌ను రద్దు చేయాలన్నారు. ఆర్సీబీ ఫ్రాంచైజీ, డీఎన్‌ఏ, క్రికెట్ అసిసోసియేషన్‌లు లాభం కోసమే ప్రాకులాడుతాయన్నారు. కాగా అఖిలభారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో ఫ్రీడంపార్కులో ఆందోళన చేశారు. ఆర్సీబీ విజయోత్సవాలు హడావుడి, కనీసమైన జాగ్రత్తలు పాటించకుండా చేయడమే 11మంది మృతికి కారణమన్నారు. వెంటనే మృతికి కారకులైన సీఎం, డీసీఎం, హోం మంత్రులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



రథోత్సవంలో పాల్గొన్న భక్తులు, మంత్రాలయ పీఠాధిపతి సుబుదేంద్రతీర్థ స్వామీజీ

వైభవంగా పాదరాజ బ్రహ్మరథోత్సవం

ముళబాగిలు, జూన్ 10(ఆంధ్రజ్యోతి): పట్టణ శివారులోని నరసింహతీర్థ పాదరాజమఠంలో కొలువైన యోగనరసింహస్వామి, హనుమంతుడు, పాదరాజల బ్రహ్మరథోత్సవం మంగళవారం వైభవంగా జరిగింది. సంప్రదాయంగా ఉత్సవమూర్తులను రథంపై కొలువుదీర్చి విశేషపూజలు, మహామంగళారతి అనంతరం రథోత్సవం నిర్వహించారు. శ్రీపాదరాజమఠం మఠాధిపతి సుజయనితీర్థ స్వామిజీ, మంత్రాలయ రాఘవేంద్రస్వామి మఠాధిపతి సుబుదేంద్ర స్వామిజీలు పాల్గొని రథోత్సవాన్ని ప్రారంభించారు. ముళబాగిలు తాలూకా నుంచే కాకుండా సరిహద్దు రాష్ట్రాలనుంచి భక్తులు పాల్గొన్నారు. రథంపై దవనం, పూలు అర్పించారు. భక్తులకు పానకం, పెసరపప్పు, మజ్జిగ ప్రసాదం పంపిణీ చేశారు. మఠత్రయం పీఠాధిపతులచే సంస్థాన పూజ, పంచామృత అభిషేకం, స్వర్ణవర్ణ తీర్థ విద్వత్ సభ, సర్వమూల పారాయణ కార్యక్రమం జరిగింది. స్థానిక కళాకారులు, టీటీడీ దాససాహిత్య ప్రాజెక్టు, మంత్రాలయ దాససాహిత్య ప్రాజెక్టు, జాతీయ వేద విజ్ఞాన సంస్థ సంయుక్తంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాయి.

పిడుగుపాటుకు రైతు మృతి

కంప్లి, జూన్ 10(ఆంధ్రజ్యోతి): పిడుగుపాటుకు రైతు మృత్యువాత పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మంగళవారం విజయనగర జిల్లాలోని హగరి బొమ్మనహళ్లి తాలుకా దశమపుర గ్రామంలో ఈ ఘటన జరిగింది. చంద్ర అనే రైతు పొలంలో పనులు చేస్తుండగా వర్షం రావడంతో రైతు చెట్టు కిందకి వెళ్లి తల దాచుకున్నారు. పిడుగు చెట్టు మీద పడటంతో చంద్ర (28) సంఘటన స్థలంలోనే తీవ్ర గాయాలతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు.



చంద్ర (ఫైల్)

ఉత్సాహంగా తుంగభద్ర రైతు

- వరినారు సిద్ధం చేసుకుంటున్న అన్నదాత
- రబీలో నష్టపోయామని ఆవేదన..

బళ్లారి, జూన్ 10(ఆంధ్రజ్యోతి): తుంగభద్ర ఆయకట్టు రైతులు సాగుకు సమాయత్తం అవుతున్నారు. కాల్వల్లోకి నీరు రాకున్నా నారు పోసుకుని సిద్ధంగా ఉన్నారు. నదీ జలాలు, బోర్లు, డ్యాం నీరు ఆధారంగా బళ్లారి, విజయనగర, కొప్పళ, రాయచూరు జిల్లాల్లో 7లక్షల హెక్టార్ల ఆయకట్టు పైగా ఉంది. బోర్ల కింద సాగు చేసే రైతులు ముందుగానే వరినారు వేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. డ్యాంలో 80 టీఎంసీల నీరు చేరిన తరువాత ఖరీఫ్‌లో ఆయకట్టు సాగుకు జూలై రెండో వారంలో నీరు విడుదల చేస్తామని అధికారులు ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో రైతులు ముందుగానే నారు సిద్ధం చేసుకుంటున్నారు. ఇప్పటికే పొలాలను దుక్కి దున్ని సాగుకు సిద్ధం చేసుకుంటున్నారు.

గతేడాది అన్నీ ఎదురుదెబ్బలే..

గతేడాది తుంగభద్ర డ్యాం క్రస్ట్ గేటు కొట్టుకుపోయి ఆయకట్టు సాగులో కొంత అంతరాయం కలిగింది. కొందరు రైతులు ఆలస్యంగా నాట్లు వేసుకున్నారు. దీంతో చివరి ఆయకట్టుకు నీరు అందకుండా పోయింది. వరి పంటే కాకుండా మిరప, పత్తి రైతులు బాగా నష్టపోయారు. ఎలాగోలా పంట పండినా ధరలు లేక రైతులు తీవ్రంగా నష్టపోయారు. కొందరు రైతులు గోడౌన్లలో మిరపను నిల్వ చేశారు. అయినా మిరపకు ధరలు పెరగలేదు. చైనా మార్కెట్లో కూడా మిరపను తిరిగి పంపించేశారు. దీంతో మిరప రైతుకు ఆవేదన తప్పలేదు. తుంగభద్ర కింద సాగు చేసిన మిరపను ఎక్కువగా కృష్ణాపట్నం, మంగళూరు పోర్టు నుంచి చైనా మార్కెట్‌కు తరలించారు. చైనా మార్కెట్‌లో ఇండియా నుంచి వచ్చిన ఎండ మిరపలో ఎక్కువ శాతం రసాయన పదార్థాలు కలిగి ఉన్నాయని తిప్పి పంపారు. తిరిగొచ్చిన మిరపను రైతులు పారబోసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. కొందరు రైతులు ఎంతో కొంత కు అమ్ముకుంటే పోతుందని అమ్మేశారు. ఇలా గతేడాది మిరప సాగు చేసిన రైతులు, స్టాక్ పెట్టిన వ్యాపారులు బాగా నష్టపోయారు. అప్పుల బాధతో కొందరు ఐపీ పెట్టడం శోచనీయం. మొత్తానికి వరి, మిరప రైతులు తీవ్రంగా నష్టపోయి ఆత్మహత్యకు పాల్పడిన ఘటనలూ ఉన్నాయి. వరి సాగుకు ముందుగానే రైతులు సిద్దమవుతున్నారు. బోర్ల కింద నారు వేసుకుని పంట సాగుకు సిద్దమవుతున్నారు.

నీటి నిల్వపై అనుమానాలు

ఈసారి డ్యాంలో 80 టీఎంసీల మించి నీరు నిల్వ ఉంచకూడదని బోర్డు అధికారులు పేర్కొన్నారు. ఎక్కువ నీరు నిల్వ ఉంచితే డ్యాం క్రస్ట్ గేట్లు ప్రమాదం ఏర్పడుతుందని ఇంజనీర్లు ప్రకటించారు. ఈనేపథ్యంలో రైతులు ఆయకట్టు కింద ఖరీఫ్ కింద అయినా పూర్తిగా ఆయకట్టు సాగు చేసేందుకు సిద్దమవుతున్నారు. రబీలో సాగుకు దేవుడు ఎరుగు..కనీసం ఖరీఫ్‌లోనైనా సహకరిస్తారని ఆశ పడుతున్నారు.



కంప్లి వద్ద నారు సాగు చేసిన రైతులు

తిరునాళ్లలో కొట్టినందుకే హత్య

పెనకచెర్లలో బాలుడి హత్య కేసు ఛేదింపు

నిందితుడి అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ వెంకటేశులు

గార్లదిన్నె, జూన్ 10(ఆంధ్రజ్యోతి): చిన్నగొడవ బాలుడి హత్యకు దారితీసింది. శివరాత్రి పండుగ సందర్భంగా మండలంలోని పెనకచెర్లలో జరిగిన తిరునాళ్లలో అందరిముందు తనను కొట్టి అవమానించాడని యశ్వంత్ (17)ను బండారు దివాకర్ హత్య చేసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. స్థానిక పోలీసు స్టేషన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ కౌలుట్లయ్య, ఎస్ఐ మహమ్మద్ గౌస్‌బాషాతో కలిసి అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేశులు కేసు ఛేదింపు వివరాలు వెల్లడించారు. శివరాత్రి పండుగ సందర్భంగా పెనకచెర్లలో చితంబరప్ప స్వామి తిరునాళ్ల నిర్వహించారు. ఆ సమయంలో అదే గ్రామానికి చెందిన యశ్వంత్, బండారు దివాకర్ మధ్య చిన్నపాటి గొడవ తలెత్తింది. ఆ సమయంలో దివాకర్‌ను యశ్వంత్ కొట్టాడు. దీంతో ఇరువురిని పోలీసు స్టేషన్‌కు పిలిపించి, సర్దిచెప్పారు. తనను కొట్టిన యశ్వంత్‌పై దివాకర్ కక్ష పెంచుకున్నాడు. ఈ క్రమంలోనే మూడురోజుల క్రితం గ్రామంలో గాలిమిషన్ వద్ద యశ్వంత్ ఉన్నట్లు తెలుసుకున్న దివాకర్ కట్టెతీసుకుని ద్విచక్రవాహనంలో వెళ్లాడు. యశ్వంత్ కనిపించగానే వెంట తెచ్చుకున్న కట్టెతో యశ్వంత్ తల, మెడపై విచక్షణారహితంగా దాడి చేసి, చంపేశాడు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. దర్యాప్తు చేపట్టారు. అందులో భాగంగా బండారు దివాకర్‌ను అరెస్టు చేసి, ద్విచక్రవాహనం, హత్యకు ఉపయోగించిన కట్టెను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ వివరించారు. సమావేశంలో జమేదార్ అంజినరెడ్డి, సిబ్బంది కృష్ణ, దివాకర్, ఫరూక్, నరేష్, వెంకటేష్, అమర్‌నాథ్ పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం



బసవరాజు(ఫైల్)

బొమ్మనహాళ్, జూన్, 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉంతకల్లు గ్రామంలో ఓ వ్యక్తి అదృశ్యమైన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బొమ్మనహాళ్ ఎస్‌హెచ్ఓ కమాల్ బాషా తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఉంతకల్లుకి చెందిన కురుబ బసవరాజు (35) గతనెల 26న తన ఊరికే చెందిన రవి అనే వ్యక్తితో కలిసి క్లీనర్ పని చేసేందుకు హైదరాబాద్‌కు లారీలో వెళ్లాడు. ఇంటికి తిరిగి రాకపోవడంతో బసవరాజు భార్య అనంతమ్మ.. పోలీసులకు ఫిర్యాదు చేసింది. రవి మాత్రం వెంటనే గ్రామానికి వచ్చినట్లు తెలిపారు. రవిని కుటుంబ సభ్యులు ప్రశ్నించగా స్వగ్రామానికి వస్తుండగా.. తెలంగాణలోని మహబూబ్ నగర్ టోల్‌ప్లాజా వద్ద లారీకి డీజిల్ పట్టిస్తుండగా బసవరాజు కనిపించకుండా పోయాడని చెప్పాడు. అనంతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్ఓ తెలిపారు.

చెరువులో పడి బాలుడి మృతి

చెన్నేకొత్తపల్లి, జూన్ 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్యాదిండి గ్రామానికి చెందిన బాలుడు దీక్షిత్ (7) మంగళవారం ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతిచెందాడు. గ్రామస్థులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన అంజలి, ప్రసాద్ దంపతుల కుమారుడు దీక్షిత్ దుస్తులు ఉతకడానికి వెళ్తున్న అవ్వతో కలిసి చెరువు వద్దకెళ్లాడు. అక్కడ అవ్వ దుస్తులు ఉతుకుతుండగా దీక్షిత్ ప్రమాదవశాత్తు చెరువులోపడి మునిగిపోయాడు. కొద్దిసేపటికి పక్కన ఉన్న వారు గమనించి బాలుడి తాత కాటమయ్యకు తెలిపారు. చెరువులోకి మునిగిపోయిన బాలుడిని బయటకు తీయగా అప్పటికే మృతి చెందాడు. దీంతో బాలుడి తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు.

రెవెన్యూలో బదిలీల కుదుపు

32మంది డీటీలు, 38మంది ఆర్ఐలకు స్థానచలనం

11 మంది సర్వేయర్లు, ఏడుగురు సీనియర్ అసిస్టెంట్లు కూడా..

నలుగురికి ఇన్‌చార్జి తహసీల్దార్ బాధ్యతలు

అనంతపురం టౌన్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): రెవెన్యూ శాఖలో పెద్దఎత్తున బదిలీలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం సాధారణ బదిలీలకు అవకాశం ఇవ్వడంతో అత్యంత కీలకమైన రెవెన్యూశాఖ బదిలీలపైనే అందరి దృష్టి ఉండేది. జిల్లా అధికారులు సైతం ఈశాఖ బదిలీలపై తర్జనభర్జన పడ్డారు. ఎట్టకేలకు రెవెన్యూశాఖ బదిలీలకు ఆఖరిరోజు కావడంతో సోమవారం రాత్రికే కలెక్టర్ వినోద్‌కుమార్ ఆమోదముద్ర వేశారు. దీంతో మంగళవారం బదిలీల జాబితాను కలెక్టరేట్ అధికారులు వెల్లడించారు. 32 మంది డిప్యూటీ తహసీల్దార్లు(డీటీలు), 38 మంది రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు(ఆర్ఐలు), 11 మంది సర్వేయర్లు, ఏడుగురు సీనియర్ అసిస్టెంట్లను బదిలీ చేశారు. మొత్తంమీద 88 మందికి స్థానచలనం కల్పించారు. రెవెన్యూశాఖలో ఏళ్లతరబడి ఒకేచోట తిష్టవేసిన వారిని బదిలీల్లో కదిలించారు. ఇంకా కొంతమంది ఫెవికాల్స్ అధికార పార్టీ నాయకుల సిఫార్సులతో కోరుకున్న స్థానాలకు వెళ్లడం చర్చకు తావిస్తోంది. జూనియర్ అసిస్టెంట్లు, ఇతర కిందస్థాయి సిబ్బంది సైతం వందమందివరకు ఈబదిలీలలో కదిలారని అధికారులు అంటున్నారు. భారీమొత్తంలో బదిలీలు రెవెన్యూశాఖలో ఓ కుదుపు కుదిపాయి.

ఇన్‌చార్జి తహసీల్దార్లుగా నలుగురు..

రెవెన్యూ శాఖ సాధారణ బదిలీల్లో 32 మంది డిప్యూటీ తహసీల్దార్లకు స్థానచలనం కల్పించారు. ఇందులో నలుగురు డీటీలకు నాలుగు మండలాలకు ఇన్‌చార్జి తహసీల్దార్ బాధ్యతలు అప్పగించారు. వీరిలో చంద్రశేఖర్(గుత్తి), సూర్యప్రతాప్ (శింగనమల), మహబూబ్‌బాషా (పుట్లూరు), చంద్రమోహన్‌రావు (విడపనకల్లు) ఇన్‌చార్జి తహసీల్దార్లుగా నియమితులయ్యారు. అనంతపురంఅర్బన్ నియోజకవర్గ ఎన్నికల అధికారిగా వెంకటేశులు, గుంతకల్లుకు బసవకుమార్‌ను నియమించారు.

డీఆర్‌డీఏలో 90 మంది..

అనంతపురం క్లాక్‌టవర్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లావ్యాప్తంగా డీఆర్‌డీఏలో 90 మందిని బదిలీ చేశారు. దీంతో బదిలీల ప్రక్రియ ముగిసింది. అనంతపురం జిల్లాలో 41 మంది, శ్రీసత్యసాయిలో 49మంది ఉద్యోగులకు స్థానచలనం కల్పించారు. అనంతపురం జిల్లా పరిధిలోని పామిడి క్లస్టర్ ఏరియా కో ఆర్డినేటర్‌గా ఉన్న రాజ్యలక్ష్మిని పీడీ కార్యాలయానికి, శింగనమల నియోజకవర్గ స్వీప్ ఏపీఎంగా ఉన్న శివప్రసాద్‌ను పీడీ కార్యాలయానికి బదిలీ చేశారు. పీడీ కార్యాలయంలో ఉన్న ఏపీఎం అనితాదేవిని బుక్కరాయసముద్రానికి, అక్కడ పనిచేస్తున్న నారాయణస్వామిని గుమ్మఘట్టకు పంపారు. కంబదూరు ఎఫ్‌పీఓ ఏపీఎంగా ఉన్న ఎం నారాయణస్వామిని కళ్యాణదుర్గానికి బదిలీ చేశారు. 31మంది సీసీలు, ఐదుగురు అటెండర్లకు స్థానచలనం కల్పించారు. శ్రీసత్యసాయి జిల్లా పరిధిలో ధర్మవరం ఏరియా క్లస్టర్ కోఆర్డినేటర్‌గా ఉన్న ఎంకే సత్యనారాయణను పుట్టపర్తి పీడీ కార్యాలయానికి బదిలీ చేశారు. 11 మంది ఏపీఎంలు, 33మంది సీసీలు, నలుగురు అటెండర్లను బదిలీ చేశారు.

ముగిసిన కిశోరి వికాసం

ఉరవకొండ, జూన్ 10(ఆంధ్రజ్యోతి): వేసవి శిక్షణలో భాగంగా ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని ప్రైమరీ స్కూల్లో చేపట్టిన కిశోరి వికాసం కార్యక్రమం మంగళవారంతో ముగిసింది. వజ్రకరూరు, ఉరవకొండలో నిర్వహించిన కార్యక్రమాల్లో ఐసీడీఎస్ సీడీపీఓ శ్రీదేవి పాల్గొన్నారు. బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ఇందులో ఏసీడీపీఓ యల్లమ్మ, ఏపీఎంలు శివయ్య, లలిత, సూపర్ వైజర్లు రబియా, తిరుపాల్ బాయి, రాజమ్మ పాల్గొన్నారు.

- గుంతకల్లుటౌన్: కిశోరి వికాసం శిక్షణ తరగతుల్లో భాగంగా బాల్య వివాహాలతో కలిగే అనర్థాలపై స్థానిక సత్యనారాయణపేట, మారుతి నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం బాలికలకు అవగాహన కల్పించారు. ఇందులో డీసీపీయు ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం వెంకటేశ్వరి, సూపర్‌వైజర్లు శ్రీదేవి, పుష్పవతి, కౌన్సిలర్ మాణిక్యమ్మ, ఏఎన్ఎం భారతి, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.
- బొమ్మనహాళ్:మండలంలోని శ్రీధరఘట్టలో అంగన్‌వాడీ కేంద్రంలో కిశోరి వికాస శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇం దులో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గీత ఎంపీహెచ్ఓ శివప్రసాద్, మ హిళపోలీస్ నవ్యమానస, ఎడ్యూకేటర్ విజయభారతి పాల్గొన్నారు.
- బెళుగుప్ప: స్థానిక సచివాలయం వద్ద ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న కిశోరి వికాసం ముగింపు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. బాలికలకు పలు చట్టాలపై అవగాహన కల్పించారు. ఇందులో టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, సూపర్‌వైజర్ అరుణ, సచివాలయ సిబ్బంది వహీదా, భాగ్యలక్ష్మీ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏఓ సాకులు ..!

అర్థరాత్రి తర్వాత ఏఓల బదిలీ జాబితా విడుదల

ఆపేయాలని మంత్రి కార్యాలయం ఆదేశం

ఆందోళనలో వ్యవసాయ అధికారులు

అనంతపురం అర్బన్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ శాఖలో బదిలీల ప్రక్రియ ఆద్యంతం గందరగోళంగా సాగింది. చివరికి బదిలీల తుది జాబితా విడుదలలోనూ జాప్యం చేశారు. సోమవారం సాయంత్రం నుంచి బదిలీల జాబితా కోసం అధికారులు నిరీక్షించారు. ఎట్టకేలకు అర్థరాత్రి తర్వాత ఏఓల బదిలీల జాబితాను విడుదల చేశారు. ఉమ్మడి అనంత జిల్లాకు సంబంధించి 73 మంది ఏఓలను బదిలీ చేశారు. ఇందులో అనంత ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాలకు ఏఓలను బదిలీ చేయడంతోపాటు పలువురు ఏఓలు కర్నూలు, చిత్తూరు జిల్లాలకు బదిలీ అయ్యారు. కర్నూలు, చిత్తూరు నుంచి మరికొందరు ఉమ్మడి అనంత జిల్లాకు బదిలీ చేస్తూ జాబితా విడుదల చేశారు. బదిలీల జాబితా విడుదల కావడంతో తమకు కేటాయించిన కొత్త స్థానాలకు వెళ్లేందుకు ఆయా వ్యవసాయ అధికారులు సన్నద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్నం సమయంలో వ్యవసాయ శాఖలో ఏఓల బదిలీల ఉత్తర్వులను తక్షణమే ఆపేయాలని రాష్ట్ర కమిషనరేట్‌కు వ్యవసాయ శాఖ మంత్రి కార్యాలయం నుంచి ఫోన్ వచ్చినట్లు సమాచారం. రెండు రోజుల తర్వాత జాబితాలో మార్పులు చేసి మరో జాబితాను విడుదల చేస్తామని స్పష్టం చేసినట్లు తెలిసింది. దీంతో ఏఓల బదిలీ ఉత్తర్వులను ఆపేస్తున్నట్లు ఆ శాఖ వాట్సాప్ గ్రూప్‌లో ఉన్నతాధికారులు మెసేజ్ పెట్టారు. దీంతో ఏఓలు తలలు పట్టుకుంటున్నారు. పక్షం రోజులుగా బదిలీల కోసం నానాతంటాలు పడ్డామని, తీరా జాబితా విడుదలైన తర్వాత ఆపేయడం ఏంటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. బదిలీల ఉత్తర్వులను పక్కన పెట్టడంతో ఎవరికి ఏఏ స్థానాలు కేటాయిస్తారోనని వ్యవసాయ అధికారులు ఆందోళన చెందుతున్నారు.

ఏపీఎంఐపీ ఏపీడీ ఫిరోజ్‌ఖాన్...

అనంతపురం అర్బన్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): ఏపీఎంఐపీ ఏపీడీ ఫిరోజ్ ఖాన్ కర్నూలుకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో శ్రీశైలం ఐటీడీఏ ప్రాజెక్టు హార్టికల్చర్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న ధనుంజయను నియమించారు. ఉద్యాన శాఖ ఏడీ నరసింహారావు నెల్లూరు మున్సిపాలిటీకి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఏలూరు జిల్లా భీమవరంలో పనిచేస్తున్న ఏడీ దేవానంద్‌ను నియమిస్తూ ఆ శాఖ రాష్ట్ర ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. పలువురు హెచ్ఓలు బదిలీ అయ్యారు. ఉద్యాన డీడీ కార్యాలయంలో టెక్నికల్ హెచ్ఓగా పనిచేస్తున్న పల్లవిని కుప్పంకు, రాప్తాడు హెచ్ఓ రత్నకుమార్ అనంతపురం రూరల్‌కు, ఉరవకొండ హెచ్ఓ నెట్టికంటయ్య నార్పలకు, ధర్మవరం హెచ్ఓ అమరేశ్వరి చిగిచెర్లకు, నంద్యాలలో పనిచేస్తున్న దివ్య రాప్తాడుకు, రాయదుర్గంలో పనిచేస్తున్న మౌనిక చిత్తూరు జిల్లా వి కోటకు బదిలీ అయ్యారు.

జిల్లా భూగర్భ గనుల శాఖ డీడీ..

అనంతపురం క్లాక్‌టవర్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): జిల్లా భూగర్భ గనుల శాఖ డీడీ వెంకటేశ్వర్లు బదిలీ అయ్యారు. జిల్లా భూగర్భగనుల శాఖ డీడీగా ఉన్న వెంకటేశ్వర్లును అమరావతిలో ఉన్న రాష్ట్ర భూగర్భగనుల శాఖ డైరెక్టరేట్‌కు బదిలీ చేశారు. గత అక్టోబరులో ప్రధాన కార్యాలయం నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చిన వెంకటేశ్వర్లుపై ఆరు నెలల్లోనే బదిలీ వేటు వేశారు. వెంకటేశ్వర్లు పనితీరు, అవినీతి, అక్రమాల ఆరోపణల నేపథ్యంలోనే బదిలీ చేసినట్లు తెలిసింది. ఫైన్స్ డీడీ బదిలీకావడంతో ఆశాఖలోని ఉద్యోగులు, లీజు కాంట్రాక్టర్లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇదే కోవలో మరి కొందరు ఆశాఖ ఉద్యోగులు కూడా ఉన్నట్లు సమాచారం. ఒకటిరెండు రోజుల్లో వీరు కూడా బదిలీ అయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. డీడీ వెంకటేశ్వర్లు స్థానంలో ఎవరినీ నియమించలేదు.

ఇద్దరు డీడీఏలు..

అనంతపురం అర్బన్, (ఆంధ్రజ్యోతి): జిల్లాలో వ్యవసాయ శాఖలో పనిచేస్తున్న ఇద్దరు డీడీఏలు బదిలీ అయ్యారు. ఆత్మా డీపీడీగా పనిచేస్తున్న మద్దిలేటిని నంద్యాల రైతు శిక్షణాకేంద్రం డీడీఏగా, భూసార సంరక్షణా కేంద్రం డీడీఏ శివప్రసాద్‌ను కడప జిల్లా భూసార సంరక్షణా కేంద్రానికి బదిలీ చేస్తూ... ఓడీపై ఒంగోలు భూసార సంరక్షణా కేంద్రం డీడీఏగా నియమించారు.

15 మంది లీడింగ్ ఫైర్‌మెన్ బదిలీ..

52 మంది ఫైర్‌మెన్ కూడా..

అనంతపురం న్యూటౌన్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): జిల్లా అగ్నిమాపక శాఖలో 15 మంది లీడింగ్ ఫైర్‌మెన్, 52 మంది ఫైర్‌మెన్, 10 మంది డ్రైవర్ ఆపరేటర్లను బదిలీ చేశారు. ఈ మేరకు జిల్లా అగ్నిమాపక శాఖాధికారి శ్రీనివాసరెడ్డి ఉత్తర్వులు జారీ చేవారు. వారిలో కొందరు ఐదేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న వారున్నారు. రిక్వెస్ట్ పెట్టకున్నవారికీ స్థానచలనం కల్పించారు.

లీడింగ్ ఫైర్‌మెన్ బదిలీల వివరాలివీ..

ఉద్యోగి పేరు	ప్రస్తుత స్థానం	బదిలీ స్థానం
చిన్నవెంకటరాముడు	గుంతకల్లు	అనంతపురం
తిరుపాలు	మడకశిర	పుట్టపర్తి
యోగేంద్ర	రాయదుర్గం	గుంతకల్లు
శివప్రసాద్	తాడిపత్రి	గుంతకల్లు
భాస్కర్‌నాయక్	ఉరవకొండ	ధర్మవరం
హరినాథ్‌రెడ్డి	ధర్మవరం	మడకశిర
వెంకటేశ్వరయ్య	అనంతపురం	తాడిపత్రి
శ్రీకాంత్	మడకశిర	రాయదుర్గం
రామచంద్రప్ప	పుట్టపర్తి	మడకశిర
మల్లికార్జునరెడ్డి	పెనుకొండ	అనంతపురం
జీవీ చలపతి	పుట్టపర్తి	ధర్మవరం
దేవలనాయక్	పుట్టపర్తి	కదిరి
మల్లారెడ్డి	రాయదుర్గం	కళ్యాణదుర్గం
రంజిత్‌కుమార్	రాయదుర్గం	హిందూపురం

9 మంది ఏడీఏలు...

అనంతపురం అర్బన్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి అనంత జిల్లాకు సంబంధించి వ్యవసాయ శాఖలో 9 మంది ఏడీఏలు బదిలీ అయ్యారు. ఈ మేరకు వ్యవసాయ శాఖ రాష్ట్ర ఉన్నతాధికారులు సోమవారం అర్థరాత్రి బదిలీల జాబితాను విడుదల చేశారు.

ఏడీఏ	ప్రస్తుత స్థానం	బదిలీ స్థానం
సత్యనారాయణ	కదిరి	ఉరవకొండ
అల్తాఫ్ అలీఖాన్	హిందూపురం	అనంతపురం
ఎం. రవి	అనంతపురం	తాడిపత్రి
కృష్ణయ్య	ధర్మవరం	హిందూపురం
చెంగలరాయుడు	తాడిపత్రి	ఆలూరు, కర్నూలు జిల్లా
కృష్ణమీనన్	మడకశిర	పెనుకొండ
సనావుల్లా	రైతుశిక్షణా కేంద్రం, పుట్టపర్తి	కదిరి
లక్ష్మానాయక్	రాయదుర్గం	ధర్మవరం
పద్మజ	ఉరవకొండ	రాయదుర్గం

16 మంది బీట్ ఆఫీసర్ల బదిలీ

ఇద్దరు సెక్షన్ ఆఫీసర్లు కూడా..

అనంతపురం న్యూటౌన్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): జిల్లాలో అటవీశాఖ పరిధిలో 16 మంది బీట్ ఆఫీసర్లు, ఇద్దరు సెక్షన్ ఆఫీసర్లు, ముగ్గురు అసిస్టెంట్ బీట్ ఆఫీసర్లను బదిలీ చేస్తూ ఇన్‌చార్జి డీఎఫ్ఓ శ్యామల ఉత్తర్వులు జారీ చేశారు.

బీట్ ఆఫీసర్ల బదిలీల వివరాలు

ఉద్యోగిపేరు	ప్రస్తుత స్థానం	బదిలీ స్థానం
రామేశ్వరమ్మ	కైరేవు, కళ్యాణదుర్గం	గంగినేపల్లి, బుక్కపట్నం
స్వర్ణలత	డీ హోన్నూర్, కళ్యాణదుర్గం	మడ్డిపల్లి, గుత్తి
స్రవంతి	ఎదురుదొన, కదిరి	కుర్లి, కదిరి
రమణారెడ్డి	ఎర్లంపల్లి, బుక్కపట్నం	గూనిపల్లి, బుక్కపట్నం
వెంకటరమణ	మడ్డిపల్లి, గుత్తి	దాడితోట, బుక్కపట్నం
మహబుబ్‌బాషా	దొరిగిల్లు, కదిరి	డీ హోన్నూర్, కళ్యాణదుర్గం
సూర్యనారయణ	దాడితోట, బుక్కపట్నం	కైరేవు, కళ్యాణదుర్గం
అమర్‌నాథ్	నారసింపల్లి, బుక్కపట్నం	ఎర్లంపల్లి, బుక్కపట్నం
సునంద	గంగినేపల్లి, బుక్కపట్నం	మైలసముద్రం, బుక్కపట్నం
రవిచంద్రారెడ్డి	ఎల్లుట్ల, అనంతపురం	అమగొండపాల్యం, బుక్కపట్నం
ఉషారాణి	ఎర్రకొండ, పెనుకొండ	ఎల్లుట్ల, అనంతపురం
రాహుల్	గంగిరెడ్డిపల్లి, బుక్కపట్నం	ఎర్రకొండ, పెనుకొండ
గంగాద్రి	బుక్కపట్నం	మండ్లపల్లి, పెనుకొండ
మహదేవప్ప	అమగొండపాల్యం, బుక్కపట్నం	మండ్లపల్లి, పెనుకొండ
గౌతమి	బద్దలాపురం, పెనుకొండ	పెనుకొండ
ప్రదీప్‌తేజ	నల్లమాడ, బుక్కపట్నం	బుక్కపట్నం
సెక్షన్ ఆఫీసర్లు..		
కుళ్లాయప్ప	మడకశిర, పెనుకొండ	హిందూపురం, పెనుకొండ
మల్లికార్జున	సోషల్ ఫారెస్ట్, అనంతపురం	ధర్మవరం, బుక్కపట్నం
	అసిస్టెంట్ బీట్ ఆఫీసర్లు..	
దివాకర్	పెనుకొండ	మడకశిర, పెనుకొండ
గిరీష్	దుర్గం, అనంతపురం	దాడితోట, బుక్కపట్నం
శ్రీరాములు	కుర్లి, కదిరి	ఎదురుదొన, కదిరి

రేపట్నుంచి దరఖాస్తులు

కొత్తచెరువు, జూన్10(ఆంధ్రజ్యోతి): 2025-26 విద్యాసంవత్సరానికిగాను ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశానికి ఈనెల 12 నుంచి జూలై 31వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు డీఈఓ కిష్టప్ప మంగళవారం ప్రకటనలో తెలిపారు. పదో తరగతిలోచేరే విద్యార్థులకు 14 సంవత్సరాలు, ఇంటర్ చేరేవారికి పదో తరగతి పాసై, 15 సంవత్సరాల వయసు ఉండాలన్నారు. దరఖాస్తులు చేసుకునేవారు టీటీటీఃజౌ ఇౄటిజిజొజ్యూఃజౌరి.జీ వెబ్‌సైట్‌లోగానీ, ఏఐ సెంటర్లలోగానీ వివరాలు పొందవచ్చున్నారు. లేటు ఫీజు రూ.200తో ఆగస్టు 15 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని డీఈఓ వివరించారు.

చీనీ కాయలు టన్ను రూ.33వేలు

అనంతపురంరూరల్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): స్థానిక వ్యవసాయ మార్కెట్‌లో మంగళవారం చీనీకాయలు టన్ను గరిష్టంగా రూ.33వేలు, కనిష్టంగా రూ.5వేలు, సరాసరి రూ.20వేలతో అమ్ముడుపోయినట్లు మార్కెట్ ఎంపిక శ్రేణి కార్యదర్శి గోవిందు తెలిపారు. మార్కెట్‌కు మొత్తంగా 838 టన్నుల చీనీకాయలు వచ్చాయన్నారు.

మరో ఏడుగురి అరెస్ట్

బాలికపై అత్యాచారం కేసులో 13కు చేరిన అరెస్టుల సంఖ్య

వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ రత్న



వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ రత్న

పుట్టపర్తిరూరల్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని రామగిరి మండలం ఏడుగుర్రాలపల్లి గ్రామానికి చెందిన బాలికపై జరిగిన అత్యాచారం కేసులో పరారీలో ఉన్న నిందితులు మరో ఏడుగురిని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ రత్న వెల్లడించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ధర్మవరం డీఎస్పీ హేమంత్‌కుమార్, ధర్మవరం టూటౌన్ సీఐ రెడ్డెప్పతో కలిసి ఆమె కేసు వివరాలను వెల్లడించారు. ఏడుగుర్రాలపల్లికి చెందిన బాలికపై అత్యా చారం కేసులో సోమవారం ఆరుగురిని అరెస్టు చేశామని, పరారీలో ఉన్న మరో ఏడుగురిని మంగళవారం రామగిరి సమీపంలో సీఐ శ్రీధర్ నేతృత్వంలోని ప్రత్యేక బృందం అరెస్టు చేసినట్లు తెలిపారు. అరెస్టయిన వారిలో అదేగ్రామానికి చెందిన బూదిద రాజేష్, తూము హేమంత్, చిన్నబాసి కార్తీక్, బాసి సోనప్ప, బూదిద రాజేంద్ర, కనగానపల్లి మండలం తల్లిమడుగుల గ్రామానికి చెందిన అంకె ముక్తానంద ఘటనతో ప్రమేయం ఉన్న ఓ బాలుడిని అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరందరూ 15 ఏళ్ల బాలికపై వివిధ సమయాలలో అత్యాచారం చేశారన్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ధర్మవరం డీఎస్పీ హేమంత్‌కుమార్ అధ్వర్యంలో రామగిరి సీఐ శ్రీధర్, ధర్మరం టూటౌన్ సీఐ రెడ్డెప్ప తమ సిబ్బందితో కలిసి నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. మిగిలిన నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని, త్వరలో వారిని అరెస్ట్ చేస్తామని ఎస్పీ తెలిపారు.

సీమకు పూర్తి నీటి వాటా ఇవ్వాలి

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగార్జున



మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

రాయదుర్గంరూరల్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): రాయలసీమకు రావాల్సిన పూర్తి నీటివాటా కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగార్జున డిమాండ్ చేశారు. రాయదుర్గంలోని సీపీఐ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ.. తుంగభద్ర జలాశయంలో పూడిక పెరిగిపోయిందన్నారు. దీంతో 20 టీఎంసీలు తక్కువగా నీరు నిల్వ చేసుకోవాల్సి వస్తోందన్నారు. టీబీ డ్యాం నీటితో 1.80 లక్షల ఎకరాల్లో పంటలు సాగుచేస్తున్నారన్నారు. పూడిక కారణంగా నీరు ఆగిపోతే రైతుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. పూడిక తీతకు ప్రభుత్వాలు చొరవ చూపాలన్నారు. రిజర్వాయర్ గేట్లు దెబ్బతిన్నాయనీ, వాటిని వెంటనే మార్చాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో ఏపీ రైతు సంఘం తాలూకా కార్యదర్శి తిప్పేస్వామి, అధ్యక్షుడు నరసింహులు పాల్గొన్నారు.

పీఆర్‌లో 15 మంది ఏఈల బదిలీ

బదిలీ అయిన వారి వివరాలు..

ఉద్యోగి పేరు	ప్రస్తుత స్థానం	బదిలీ స్థానం
క్రిష్ణజ్యోతి	క్యూసీ సబ్‌డివిజన్-1	ఎంఈఓ, శింగనమల
కవిత	పీఆర్‌ఐ డివిజన్, అనంతపురం	ఎంఈఓ, కళ్యాణదుర్గం
లక్ష్మీదేవి	పీఆర్‌ఐ డివిజన్, అనంతపురం	పీఐయూ, పెనుకొండ
పద్మావతి	పీఐయూ, తాడిపత్రి	క్యూసీ-1, అనంతపురం
గోపాల్ నాయక్	పీఐయూ, కళ్యాణదుర్గం	క్యూసీ-2, అనంతపురం
తిరుపాలు	పీఐయూ, ఉరవకొండ	పీఆర్‌ఐ డివిజన్ అనంతపురం
వరప్రసాద్	పీఐయూ, తాడిపత్రి	ఎంఈఓ, యాడికి
మల్లేష్ నాయక్	ఎంఈఓ, గుంతకల్లు	ఎంఈఓ, గుత్తి
ఓబులేసు	ఎంఈఓ, గుత్తి	పీఐయూ, ఉరవకొండ
ఓబులదాస్	క్యూసీ-1, అనంతపురం	ఎంఈఓ, ధర్మవరం
శోభారాణి	పీఐయూ, కళ్యాణదుర్గం	ఎంఈఓ, బత్తలపల్లి
అరుణ్‌కుమార్	డీపీఆర్ఈఓ, పుట్టపర్తి	ఎంఈఓ, ముదిగుబ్బ
రామకృష్ణ	క్యూసీ, పెనుకొండ	ఎంఈఓ, మడకశిర
ఏకాంబరేశ్వరీదేవి	డీపీఆర్ఈఓ, కడప	డీపీఆర్ఈఓ, పుట్టపర్తి
వెంకటరెడ్డి	ఎంఈఓ, గాలివీడు	పీఐయూ, పుట్టపర్తి

అనంతపురం న్యూటౌన్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలోని పంచాయతీ రాజ్ విభాగంలో 15 మంది అసిస్టెంట్ ఇంజనీర్లు బదిలీ అయ్యారు. వీరిలో ఊదేళ్ల సర్వీసు ఒకేచోట పూర్తి చేసుకున్నవారు, రెక్వెస్ట్ పెట్టుకున్నవారు ఉన్నారు. రిక్వెస్ట్ పెట్టుకోకున్నా.. గతేడాదే బదిలీపై వచ్చిన వారికి కూడా మళ్లీ స్థానచలనం కల్పించడం గమనార్హం. వీరికి అనారోగ్య సమస్యలు ఉన్నట్లు సమాచారం. గతేడాదే ఇక్కడికి వచ్చామనీ, అప్పుడే బదిలీ చేయడం ఏంటని వారు వాపోతున్నారు. గతేడాది బదిలీల్లో భాగంగా రాప్తాడు నుంచి క్వాలిటీ కంట్రోల్‌కు వచ్చిన ఏఈని 8 నెలలు తిరక్కుండానే ధర్మవరానికి బదిలీ చేశారు. క్యూసీలో ఉన్న వారిని మాత్రం మరో ప్రాంతానికి మార్చారు. పీఆర్, పీఐయూ నుంచి వచ్చిన వారికి కూడా క్యూసీలో స్థానం కల్పించడం విమర్శలకు తావిస్తోంది.

ఐదుగురు జూనియర్ అసిస్టెంట్ల బదిలీ

జిల్లా పంచాయతీ కార్యాలయంలో ఐదుగురు జూనియర్ అసిస్టెంట్లను బదిలీ చేస్తూ జిల్లా పంచాయతీ అధికారి నాగరాజనాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. సాయి, దుర్గమ్మ, శాలిని, భారతి, రాజేశ్వరి బదిలీ అయిన వారిలో ఉన్నారు.

మార్కెటింగ్ శాఖలో పలువురి బదిలీ

అనంతపురం రూరల్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): మార్కెటింగ్ శాఖలో సోమవారం అర్థరాత్రి వరకు బదిలీల ప్రక్రియ కొనసాగింది. గుత్తి మార్కెట్ కమిటీలో గ్రేడ్-3 కార్యదర్శిగా పనిచేస్తున్న బాలాజీరావు గుంతకల్లుకు, అనంతపురం వ్యవసాయ మార్కెట్ కమిటీలో సూపర్‌వైజర్లుగా పనిచేస్తున్న కృపావతి శింగనమలకు, నాగేంద్ర కదిరికి, కేశవకుమార్ కళ్యాణదుర్గానికి బదిలీ అయ్యారు. కళ్యాణదుర్గంలో పనిచేస్తున్న ఈశ్వరప్రసాద్ పుట్టపర్తికి, వెంకటేషులు ఉరవకొండ నుంచి అనంతపురానికి, కేదార్ శింగనమల నుంచి హిందుపురానికి, పోతక్క తాడిపత్రి నుంచి ఉరవకొండకు వెళ్లారు. అనంతపురం యూడీసీగా పనిచేస్తున్న తిరుపాల్ హిందూపురానికి, ఎల్‌డీసీ మల్లిక అనంతపురం నుంచి ధర్మవరానికి, బిడ్ క్లర్‌గా అనంతపురంలో పనిచేస్తున్న శైలాజాకుమారి హిందుపురానికి, శింగనమల మార్కెట్ కమిటీలో గ్రాడర్‌గా పనిచేస్తున్న హాజీబాబా ఉరవకొండకు బదిలీ అయ్యారు. శ్రీసత్యసాయి జిల్లాలోని మడకశిర అసిస్టెంట్ కార్యదర్శిగా పనిచేస్తున్న నాగేంద్రకుమార్‌ను తాడిపత్రికి, కదిరి కమిటీలో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్న కవితను తాడిపత్రికి, వీఎస్ కిశోర్‌కుమార్ హిందుపురం నుంచి అనంతపురానికి, సంపత్‌కుమార్ హిందుపురం నుంచి అనంతపురానికి, పణిగోపాల్ పెనుకొండ నుంచి హిందుపురానికి, యూడీసీ నాగేంద్ర హిందుపురం నుంచి అనంతపురానికి, కదిరిలో ఎంఎస్‌గా పనిచేస్తున్న రూపను పుట్టపర్తికి, హిందూపురంలో బిడ్ క్లర్క్‌గా పనిచేస్తున్న లక్ష్మీప్రియను అనంతపురం మార్కెట్ కమిటీకి బదిలీ చేశారు.

నేడు, రేపు భారీ వర్షాలు: కలెక్టర్

అనంతపురం టౌన్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలో బుధ, గురువారాలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ సూచించినట్లు అనంత కలెక్టరు వినోద్‌కుమార్ తెలిపారు. ఈనేపథ్యంలో ఉమ్మడి జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంగళవారం ఓప్రకటనలో ఆయన సూచించారు. వర్షాల సమయంలో చెట్లకింద, పాతభవనాల కింద ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సాధ్యమైనంత వరకు అనవసరంగా బయట తిరగకుండా ఉండాలని సూచించారు.

నేరాలకు పాల్పడితే ఉపేక్షించం

ఎవ్వరూ కాపాడలేరు... జిల్లా నుంచి బహిష్కరిస్తాం

డీఐజీ డాక్టర్ షిమోషి




అనంతపురం, జూన్ 10(ఆంధ్రజ్యోతి): చిన్నారులు, మహిళలు, బలహీనులపై అత్యాచారాలు, దాడులకు పాల్పడితే ఉపేక్షించేదిలేదని అనంతపురం రేంజ్ డీఐజీ డాక్టర్ షిమోషి హెచ్చరించారు. నేరాలకు పాల్పడే వారిని ఎవరూ కాపాడలేరన్నారు. రేంజ్ పరిధిలో ఇటీవల మహిళలు, చిన్నారులపై అత్యాచారాలు, దాడులపై డీఐజీ స్పందించారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ.. మహిళలు, చిన్నారులపై అత్యాచారాలు, దాడులను తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు. ఇలాంటి పాశవిక ఘటనలకు పాల్పడేవారికి ప్రభుత్వ పథకాలు, రాయితీలు ఆపేసేలా ప్రత్యేకంగా సిఫార్సు చేస్తామన్నారు. అత్యాచారం, దాడులు చేసే వారిపై రౌడీషీట్లు తెరుస్తామన్నారు. అవసరమైతే జిల్లా నుంచి బహిష్కరిస్తామని హెచ్చరించారు. కొంతమంది రౌడీషీటర్లు అమాయకులను బెదిరిస్తున్నట్లు తన దృష్టికి వచ్చాయన్నారు. ఇలాంటి బెదిరింపులకు పాల్పడేవారిలో ఎంతపెద్దవారున్నా.. చట్టచపరమైన చర్యలు తీసుకుంటామని డీఐజీ హెచ్చరించారు.

నేడు అనంతకు షర్మిల రాక

అనంతపురం న్యూటౌన్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): పీసీసీ అధ్యక్షురాలు షర్మిల బుధవారం జిల్లాకు రానున్నట్లు డీసీసీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశానికి హాజరవుతారన్నారు. కాంగ్రెస్, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని ఆయన కోరారు.

కరుణించవా.. వరుణదేవా..!




తిరుణాంపల్లి వద్ద వాడుతున్న పత్తి మొలకలు

యాడికి, జూన్10(ఆంధ్రజ్యోతి): ఖరీఫ్‌లో బా గంగా ముందస్తుగా పత్తి విత్తనం నాటిన రైతు లు వర్షం కోసం నిరీక్షిస్తున్నారు. మండలంలోని వీరారెడ్డిపల్లి, తిరుణాంపల్లి, చిక్కేపల్లి, కమలపాడు, కుందనకోట, గుడిపాడు గ్రామాల్లో సుమారు 1500 ఎకరాల్లో ముందస్తుగా పత్తివిత్తనం నాటారు. మొలకలు వచ్చాయి. విత్తనం వేసిన తర్వాత నుంచి వర్షాలు పడకపోవడంతో కొంతమంది పొలాల్లో విత్తనం మొలకెత్తనేలేదు. మరికొందరు రైతుల పొలాల్లో మొలకెత్తిన మొ లకలు సైతం వాడుతున్నాయి. దీంతో రైతులు వర్షం కోసం నిరీక్షిస్తూ ఉన్నారు. సాగుచేసిన పత్తి విత్తనం మొలకెత్తని రైతులు.. పొలాన్ని దున్నేసి.. వర్షంపడితే మరలా విత్తనం సాగు చేయడానికి సన్నద్ధమవుతున్నారు. ముందస్తు పత్తిసాగు రైతుల పరిస్థితిపై మండల వ్యవసాయశాఖ అధికారి మహబూబ్‌బాషాను ఆరాతీయగా జూన్ 15 తర్వాత పత్తిసాగుకు అనుకూలమని తెలిపారు. ముందస్తు వర్షాలతో కొంతమంది రైతులు పత్తివిత్తనం వేశారని, దీంతో ఇప్పటికే కొద్దిమంది రైతులు నష్టపోయారని అన్నారు. కాగా, ప్రతిరోజూ ఆకాశం మేఘావృతం అవుతుండడం.. మేఘాలు ఊరిస్తుండటంతో ఏదో ఒక రోజు వర్షం పడకపోతుందా అని రైతులు ఎదురుచూస్తున్నారు.

నేటి ప్రముఖులు

పోర్ట్రైట్ ఆర్టిస్ట్ కే.శే. శంకరనారాయణ కాంచ్...

జీడీ బిర్లా (వర్ధంతి)



పద్మభూషణ్ గ్రహీత, భారత దేశపు గొప్ప పారిశ్రామిక వేత్తలలో ఒకరైన జీడీ బిర్లాగా పిలవబడే ఘన్ శ్యామ్ దాస్ బిర్లా 1894 ఏప్రిల్ 10న రాజస్థాన్ రాష్ట్రం పిలాని గ్రామంలో జన్మించారు. తాత స్ఫూర్తితో బట్టల వ్యాపారంలో రాణించి పిలాని గ్రామంలో ఒక హావేలి నిర్మించారు. 1918లో జ్యూట్‌మిల్స్‌ను విస్తరింపచేశారు. 1919లో గ్వాలియర్‌లో మరోమిల్లును ఏర్పాటు చేశారు. అనంతరం హిందూస్థాన్ మోటార్స్‌ను నెలకొల్పారు. యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్ (యూకో)కు శ్రీకారం చుట్టారు. బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (బిట్స్), టిట్స్‌లతోపాటు ఎన్నో విద్యాసంస్థలను అభివృద్ధి చేశారు. అంతేకాక మహాత్మాగాంధీ ఢిల్లీలో నెలకొల్పిన 'హరిజన సేవక్ సంఘ్'కు సంస్థాపక అధ్యక్షుడిగా వ్యవహరించారు. 1983 జూన్ 11న కన్నుమూశారు.

అబు అబ్రహాం (జయంతి)




'అబు' కలం పేరిట పేరొందిన అత్తుపురథు మాథ్యూ అబ్రహాం 1924 జూన్ 11న కేరళ రాష్ట్రం మవేలికరలో జన్మించారు. కార్టూనిస్ట్, జర్నలిస్టు, రచయిత గానే కాక ఎంపీగాను రాణించారు. నాలుగు దశాబ్దాలపాటు ది బాంబే క్రానికల్, శంకర్స్ వీక్లీ, బ్లిట్జ్, ద గార్డియన్, ద ఇండియన్ ఎక్స్‌ప్రెస్ తదితర జాతీయ, అంతర్జాతీయ పత్రికలలో ఆయన కథనాలు ప్రచురితమయ్యాయి. రాజకీయాలు, అవినీతిపై వ్యంగ్రాస్త్రాలు సంధించారు. రాజ్యసభ సభ్యుడిగా కొంతకాలం వ్యవహరించారు. 2002 డిసెంబరు 1న కన్నుమూశారు.

డాక్టర్ కనక్ రెలె (జయంతి)



మోహినీయాట్టం నృత్యంలో రాణించిన 'పద్మభూషణ్' గ్రహీత కనక్ రెలె 1937 జూన్ 11న గుజరాత్‌లో జన్మించారు. ముంబై లోని నలందా డ్యాన్స్ రీసెర్చ్ సెంటర్, నలందా నృత్యకళా మహావిద్యాలయ సంస్థాపక డైరెక్టర్. ముంబై యూనివర్సిటీ నుంచి న్యాయవాద పట్టాతోపాటు డ్యాన్స్‌లో పీహెచ్‌డీ పొందారు. మోహినీయాట్టం నృత్యంపై ప్రత్యేక పుస్తకాన్ని రచించారు. ఆమె పద్మశ్రీ, సంగీత నాటక అకాడమీ అవార్డు, గౌరవ్ పురస్కార్ తదితర అవార్డులు పొందారు. 2023 ఫిబ్రవరి 22న కన్నుమూశారు.

టీవీ గోపాలకృష్ణన్ (పుట్టినరోజు)



'పద్మభూషణ్' గ్రహీత త్రిపుణితుర విశ్వనాథన్ గోపాలకృష్ణన్ (టీవీజీ) 1932 జూన్ 11న సంగీతకారుల కుటుంబంలో జన్మించారు. ఆయన తండ్రి టీజీ విశ్వనాథ భాగవతార్ కొచ్చిన్ రాజసంస్థానంలో సంగీత కళాకారులు. కర్ణాటక, హిందూస్థానీ గాత్ర సంగీతం, మృదంగం, వయోలిన్‌లలో రాణించిన అతికొద్ది కళాకారులలో టీవీజీ ఒకరు. ఇండియన్ జాజ్ శైలిని అభివృద్ధిచేశారు. 'అకాడమీ ఆఫ్ ఇండియన్ మ్యూజిక్ అండ్ ఆర్ట్స్' స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసి గురుకులం తరహాలో బోధనలు చేశారు. కళైమామణి, సంగీత కళానిధి, తదితర అవార్డులు పొందారు.

మానసి జోషి (పుట్టినరోజు)



మానసి గిరీశ్ చంద్ర జోషి 1989 జూన్ 11న గుజరాత్ రాష్ట్రం రాజ్‌కోట్‌లో జన్మించారు. పారా బ్యాడ్మింటన్ ప్లేయర్. 2015లో ప్రొఫెషనల్ క్రీడారంగంలో అడుగుపెట్టి ఉమెన్స్ సింగిల్స్ ఎస్ఎల్ 3 కేటగిరీలో వరల్డ్ నెంబరు 2గా నిలిచారు. తొలుత పారా బ్యాడ్మింటన్ వరల్డ్ చాంపియన్‌షిప్‌లో మిక్స్‌డ్ డబుల్స్‌లో రజత పతకం సాధించారు. 2018, 2019లలో కాంస్య, బంగారుపతకం అందుకున్నారు. 2020 టైమ్ మ్యాగజైన్‌చే నెక్స్ట్ జనరేషన్ లీడర్ అవార్డు, బీబీసీ 100 ఉమెన్ జాబితాలో చోటు దక్కించుకున్నారు. మహారాష్ట్ర రాజ్య ఏకలవ్య ఖేల్ కృదా పురస్కారం, నేషనల్ అవార్డ్ ఫర్ బెస్ట్ స్పోర్ట్స్ పర్సన్ విత్ డిజబిలిటీ, తదితర గౌరవాలు అందుకున్నారు. పలు చాంపియన్‌షిప్స్ కైవశం చేసుకున్నారు.

నిర్లక్ష్యం నీడలో జగ్జీవన్‌రామ్ భవనం

- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన వైనం



బాబూ జగ్జీవన్‌రామ్ భవనం

బాగేపల్లి, బెంగళూరు, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): గ్రామస్థులు, పేదలు, ఎస్సీ వర్గాలకు అనుకూలంగా సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో పట్టణ శివారులో నిర్మించిన డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ భవనం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిపోయింది. తాలూకాలోని తిమ్మంపల్లి గ్రామపంచాయతీ కేంద్రం నుంచి ఒక కిలోమీటరు దూరంలో భవనాన్ని నిర్మించారు. 2018-19లో సుమారు 10 లక్షల రూపాయలతో భవనాన్ని నిర్మించారు. జనావాసాలనుంచి దూరంగా భవనం ఉండడంతో ఇది పెద్దగా ఉపయోగం లేదనే ఆరోపణలు ఉన్నాయి. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిపోయింది. తాగుబోతులు ఇక్కడ చేరి మద్యం తాగి బాటిళ్లు ఇక్కడే పడేస్తున్నారు. మరోవైపు భవనం నిర్వహణ పట్టించుకోకపోవడంతో చెత్తా చెదారం పేరుకుపోయింది. భవనం ఉన్నా కనీసం జగ్జీవన్‌రాం జయంతి కూడా సజావుగా నిర్వహించలేని పరిస్థితి నెలకొందని గ్రామస్తులు అంటున్నారు. స్థానిక యువకుడు మురళి మాట్లాడుతూ సాంఘిక సంక్షేమశాఖ పలు సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా భవనాన్ని నిర్మించిందని అయితే నిర్వహణ కొరవడ్డంతో గ్రామస్తులకు ప్రయోజనం లేకపోయిందన్నారు. సాంఘిక సంక్షేమశాఖ మేనేజర్ స్పందిస్తూ ఈ భవనం గురించి తన దృష్టికి వచ్చిందని వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు.



భవనంలో చెత్తాచెదారం, మద్యం బాటిళ్లు

ప్రజ్వల్‌కు శ్రద్ధాంజలి

శిడ్లఘట్ట, జూన్ 10(ఆంధ్రజ్యోతి): ఆర్సీబీ విజయోత్సవం వేళ చిన్నస్వామి స్టేడియం తొక్కిసలాటలో మృతి చెందిన ప్రజ్వల్‌కు శ్రద్ధాంజలి ఘటించారు. లిటిల్‌స్టార్ డ్యాన్స్ అప్పు ఫ్యాన్ శ్రీనివాస్ కుమారుడు మనోజ్ కుటుంబం ఆధ్వర్యంలో మంగళవారం శ్రద్ధాంజలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన వాలీబాల్ నేషనల్ ప్లేయర్ మునిరాజు మాట్లాడుతూ చిన్నవయసులోనే ప్రజ్వల్‌ను కోల్పోవడం బాధాకరమన్నారు. పునీత్‌రాజ్‌కుమార్ అభిమానిగా ఉంటూ తనవంతు సమాజసేవా కార్యక్రమాల్లో పాల్గొనేవాడన్నారు. సంతోషంగా ఉంటున్న సమయంలో ఇలాంటి ఘటనతో అతడి కుటుంబంలో నిరాశ నిస్పృహ ఆవరించాయన్నారు. ఇకనైనా విజయోత్సవాలు నిర్వహించే వేళ ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ప్రజ్వల్ తండ్రి మాట్లాడుతూ.. సమాజానికి సేవ చేసేలా మంచి కొడుకు పుట్టాడని భావించామన్నారు. అంతలోనే నిరాశ ఎదురైందని వాపోయారు. ఈసందర్భంగా పునీత్ రాజ్‌కుమార్ అభిమానులు ప్రజ్వల్ కుటుంబీకులను పరామర్శించారు.



ప్రజ్వల్‌కు నివాళులు అర్పిస్తున్న పునీత్ అభిమానులు

పంటల బీమా చేయించుకోండి



అవగాహన కల్పిస్తున్న వ్యవసాయశాఖ సహాయక డైరెక్టర్ లక్ష్మి

బాగేపల్లి, జూన్ 10(ఆంధ్రజ్యోతి): రైతులు తాము పండించే పంటల సురక్షత కోసం ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకాన్ని చేయించుకోవాలని వ్యవసాయశాఖ సహాయక డైరెక్టర్ జీ లక్ష్మి అభిప్రాయపడ్డారు. తాలూకాలోని గూళూరు హోబళిలో రైతుకేంద్రంలో కర్ణాటక సురక్షా ఫసల్ బీమా గురించి వివరించారు. 2025-26 సంవత్సరానికి ఖరీఫ్ పంటలకు ప్రకృతి వైపరీత్యాల నుంచి వర్షం, కరువు, వరద వంటివాటితో పంటలకు నష్టం వాటిల్లినా, మునిగిపోయినా, దీర్ఘకాలం తేమ కొరత, తీవ్ర కరువు ఏర్పడినా బీమా ద్వారా ప్రయోజనం పొందే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం హోబళిలో నువ్వులు, వేరుశనగ, అలసంద, ఆలుగడ్డ, మొక్కజొన్న, రాగి పంటలకు మాత్రం బీమా సదుపాయానికి వ్యవసాయశాఖ సూచించిందన్నారు. ఇందుకు సంబంధించి రైతులు సమీపంలోని బ్యాంకు లేదా ఆన్‌లైన్‌లో పంటల బీమా చేయించుకోవాలన్నారు. జూలై 31వరకు గడువు ఉందన్నారు. ఈసందర్భంగా చేతన్, దివ్య, రమణారెడ్డి, రాజారెడ్డి, నారాయణ నాయక్, అశ్వథ్, ఈశ్వరప్ప, వెంకటరామప్ప తదితరులు పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్ వద్ద ప్రైవేట్ పార్కింగ్ దర్బార్...

దొమ్మసంద్ర, జూన్ 10(ఆంధ్రజ్యోతి): కార్మెల్‌రాం రైల్వే స్టేషన్ సమీపాన ప్రైవేట్ పార్కింగ్ కాంట్రాక్టర్ వ్యవహరిస్తున్న తీరు సర్వత్రా విమర్శలకు కారణమవుతోంది. దివ్యాంగులైన చేతన్ ఉదయ్‌కుమార్, శ్రీధర్‌లు స్థానిక కార్మెల్‌రాం రైల్వేస్టేషన్ వద్ద టిక్కెట్ కౌంటర్ వద్దకు వెళ్లేందుకు రోడ్డు లేక 50 మీటర్ల దూరంలోని పార్కింగ్ చేసి, అతికష్టంమీద వెళ్లి టిక్కెట్ తీసుకుని వచ్చారు. ఈ సందర్భంగా కనీసమైన రోడ్డు లేక పార్కింగ్‌కోసం స్థలాన్ని ఆక్రమించడాన్ని దివ్యాంగులు ప్రశ్నించగా నిర్లక్ష్యంగా కాంట్రాక్టర్ బదులిచ్చారు. పార్కింగ్ కోసం రైల్వేస్టేషన్‌కు వెళ్లేందుకు సరైన మార్గం లేకుండా, ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి చుట్టూ ప్రహరీ నిర్మించి ద్విచక్రవాహనం, నాలుగు చక్రాల వాహనాలనుంచి పార్కింగ్ వసూలు చేస్తున్నారనే అంశం సర్వత్రా విమర్శలకు కారణమవుతోంది. ఇక్కడ రైల్వే స్టేషన్ నుంచి తమిళనాడులోని హోసూరు, సేలం, కోయంబత్తూరు, కన్యాకుమారి, కేరళ రాష్ట్రం పాలక్కాడ్, కొచ్చిన్, తిరువనంతపురంనకు వెళ్లే రైళ్లు సంచరిస్తుంటాయి. పార్కింగ్ పేరిట ఇబ్బంది కలిగించరాదని దివ్యాంగులు డిమాండ్ చేస్తున్నారు.



పార్కింగ్ కోసం ఇరువైపులా షీట్లతో ఏర్పాటు చేసిన కంచె

నేడు బెంగళూరుకు టీటీడీ చైర్మన్ రాక

- మూడురోజులపాటు నగరంలో పలు కార్యక్రమాలు
- సీఎం, డీసీఎం సహా పలువురితో భేటీ
- బోర్డు సభ్యుడు నరేశ్‌కుమార్ వెల్లడి

బెంగళూరు, జూన్ 10(ఆంధ్రజ్యోతి): తిరుమల తిరుపతి దేవస్థానం అధ్యక్షులు బీఆర్ నాయుడు బెంగళూరులో మూడు రోజులపాటు పర్యటించనున్నట్లు బోర్డు సభ్యుడు నరేశ్‌కుమార్ వెల్లడించారు. ఈమేరకు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. బుధవారం నుంచి శుక్రవారం దాకా బీఆర్ నాయుడు నగరంలో ఉంటారన్నారు. బుధవారం జీఎస్ఆర్ కల్యాణమండపంలో ఏర్పాటు చేసిన శ్రీనివాస కల్యాణోత్సవంలో పాల్గొంటారన్నారు. మల్లేశ్వరం వయ్యాలికావల్‌లోని టీటీడీ ఆలయాన్ని సందర్శిస్తారన్నారు. బోర్డు అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి కర్ణాటకలో పర్యటిస్తున్నందున సీఎం సిద్దరామయ్యతో భేటీ అవుతారన్నారు. కర్ణాటక భక్తులకు కల్పించే సౌలభ్యాలపైనా చర్చిస్తారన్నారు. డీసీఎం డీకే శివకుమార్, దేవదాయశాఖ మంత్రి రామలింగారెడ్డిలను కలుస్తారన్నారు. కేంద్రమంత్రి కుమారస్వామి, బీజేపీ నేతలు యడియూరప్ప, విజయేంద్ర, ఆర్ అశోక్‌లను భేటీ అవుతారన్నారు. 12వ తేదీన కమ్మవారి సంఘం విద్యాసంస్థల ప్రాంగణంలో ప్రత్యేక సన్మాన కార్యక్రమంలో పాల్గొంటారు. 13న శుక్రవారం వయ్యాలికావల్‌లోని తెలుగు విజ్ఞాన సమితికి అనుబంధంగా ఉండే శ్రీకృష్ణదేవరాయ కళామందిరాన్ని సందర్శిస్తారని, ఇదే సందర్భంగా సన్మానం చేయనున్నట్లు సమితి అధ్యక్షులు రాధాకృష్ణరాజు తెలిపారు. అదేరోజున 11 గంటలకు ప్రెస్‌క్లబ్‌లో మీట్ ది ప్రెస్‌లో పాల్గొననున్నారు. వీరితోపాటు పలు స్టార్టప్ కంపెనీ ప్రతినిధులతో భాగస్వామ్యులు కానున్నారు.



బీఆర్ నాయుడు

మహిళలను కించపరిస్తే ఊరుకోం

పెనుకొండ టౌన్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): రాజధాని వారినే కాకుండా ఏ మహిళను కించపరిచే విధంగా మాట్లాడినా ఊరుకోమని తెలుగు మహిళలు హెచ్చరించారు. మంగళవారం పెనుకొండ ఎన్టీఆర్ సర్కిల్ నుంచి దర్గా, ఎస్‌కెడి, గాంధీ, తెలుగుతల్లి సర్కిళ్లమీదుగా ఆర్డీఓ కార్యాలయం వరకు కృష్ణంరాజు, కొమ్మినేనిపై చర్యలు తీసుకోవాలని ర్యాలీ చేశారు. ఆర్డీఓ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలను అసభ్యంగా మాట్లాడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జగన్, భారతి మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళలపట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే ఊరుకోమన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో అభివృద్ధి చేయడం చేతకాక ఇలా డెబిట్‌లలో కూర్చోబెట్టి రెచ్చగొట్టే వ్యాఖ్యలు జగన్ చేయిస్తున్నాడని మండిపడ్డారు. ఇప్పటికైనా మహిళలను కించపరిచేవారిని జగన్, భారతి వెనక్కు వేసుకురాకూడదని హితవుపలికారు. ఐదేళ్ల వైసీపీ హయాంలో మహిళలపై దాడులు చూశామని, అలాంటి వారికి అధికారం అప్పజెపితే రాష్ట్రం అధోగతి అవుతుందన్నారు. కార్యక్రమంలో రమణమ్మ, పరిగి బేబి, చంద్రకాంతమ్మ, సుజాతమ్మ, అనసూయమ్మ, లలితమ్మ, అరుణ, రత్నమ్మ, సువర్ణ పాల్గొన్నారు.



పెనుకొండలో ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

వేదవతి పరవళ్లు

బళ్లారిరూరల్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): తాలుకాలోని పరమదేవనహళ్లి గ్రామం వద్ద వేదవతి నది నిండుకుండలా ప్రవహిస్తోంది. నదిలో జలాన్ని చూసి రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం పలు ప్రాంతాల్లో రైతులు గంగపూజ నిర్వహించారు. కణేకల్లు తదితర ప్రాంతాల్లో భారీ వర్షం రావడంతో నదికి అత్యధిక స్థాయిలో వర్షపు నీరు రావడంతో కాల్వలు కళకళలాడుతున్నట్లు రైతులు అభిప్రాయపడుతున్నారు. బోర్ల కింద పంటలు వేసుకునేందుకు అనుకూలంగా వుంటుందని పలు గ్రామాల రైతులు సంతోషం వ్యక్తం చేశారు. వేదవతి నది ఇరువైపులా ఉన్న రైతులు ఇప్పటికే సాగు పనుల్లో బిజీగా మారారు.



పీడీహళ్లి వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న వేదవతి

పోలీసు సేవలను సద్వినియోగం చేసుకోవాలి: ఎస్పీ



క్యూఆర్ కోడ్ సిస్టమ్‌ను ప్రారంభిస్తున్న ఎస్పీ పుట్టమాదయ్య

రాయచూరు, జూన్ 10(ఆంధ్రజ్యోతి): ప్రజలకు మరింత మెరుగైన సేవలందించడమే లక్ష్యంగా పోలీస్ విభాగంలో ఆధునిక సౌకర్యాలను అందుబాటులోకి తెస్తున్నట్లు ఎస్పీ పుట్టమాదయ్య తెలిపారు. అందులో భాగంగానే అన్ని స్టేషన్‌లలో ఏర్పాటు చేయనున్న క్యూఆర్ కోడ్ సిస్టమ్‌ను ఫిర్యాదు దారులతో పాటు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొత్తగా అమలులోకి తెస్తున్న క్యూఆర్ కోడ్ సిస్టమ్‌ను మంగళవారం నగరంలోని సదర్ బజార్ పోలీస్ స్టేషన్‌లో జిల్లా ఎస్పీ పుట్టమాదయ్య లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా దరఖాస్తు దారులు, ఫిర్యాదువారులతో పాటు ప్రజలకు పోలీస్ సేవల పై స్పష్టమైన అవగాహన పూర్తి సమాచారం లభించేందుకు ఈ రకమైన క్యూఆర్ కోడ్ సిస్టమ్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. కాగా పోలీసులు ప్రజల ఫిర్యాదులు పరిష్కరించడంలోను వారికి సేవలందించడంలోను మరింతా ఫ్రెండ్లీగా ఉండాలని తద్వార పోలీస్ వ్యవస్థను ప్రజల్లోకి నేరుగా తీసుకెళ్లె ప్రయత్నం జరగాలని సూచించారు. ప్రజలు పోలీస్ స్టేషన్‌కు వెళ్లడానికి భయపడరాదని, ధైర్యంగా ఫిర్యాదు చేసి సత్వర న్యాయం పొందాలని ఎస్పీ సూచించారు.

విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాల పంపిణీ



బ్యాగులు, పుస్తకాలతో విద్యార్థులు

బెంగళూరు, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): బీటీఎం లే అవుట్ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రవాణా, దేవదాయ శాఖ మంత్రి రామలింగారెడ్డి పుస్తకాలు, బ్యాగులను ఉచితంగా పంపిణీ చేశారు. మంగళవారం వేర్వేరు పాఠశాలల విద్యార్థులకు అందచేశారు. ఎస్ఎస్ పాళ్య ప్రభుత్వ స్కూల్, విద్యాజ్యోతి కన్నడ పాఠశాల, బుద్ధశాల, న్యూసెయింట్ ఫ్లోరెన్స్ స్కూల్, తావరకెరె ప్రభుత్వ స్కూల్, ఉర్దూ స్కూల్, ఇందిరాకాన్వెంట్ విద్యార్థులకు అందచేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

జానపద కళలను కాపాడుకోవాలి



అవార్డుల ప్రదానోత్సవంలో నిర్మలానందనాథ స్వామీజీ

బెంగళూరు, జూన్10(ఆంధ్రజ్యోతి): జానపద కళలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆదిచుంచనగిరి మఠాధిపతి నిర్మలానందనాథస్వామిజీ అభిప్రాయపడ్డారు. కర్ణాటక రక్షణా వేదిక (కరవే) ఆధ్వర్యంలో కనకపుర రోడ్డులోని కోణనకుంటె ఫోరం వద్ద జాన పద సార్వభౌమ పురస్కారాలను ప్రదానం చేశారు. మంగళవారం రాత్రి ఏర్పాటైన కార్యక్రమంలో స్వామిజీ మాట్లాడుతూ జానపద కళాకారులను ప్రోత్సహించేలా అవార్డులతో సత్కరించడం అభినందనీయమన్నారు. తద్వారా కళలు, సంస్కృతి భావితరాలకు అందుతాయన్నారు. సీనియర్ సాహితీవేత్త నాడోజ డాక్టర్ హంప నాగరాజయ్య, కరవే అధ్యక్షుడు టీఏ నారాయణగౌడ తదితరులు పాల్గొన్నారు.

మహిళల పట్ల అనుచితం - నిందితుడి అరెస్టు

బెంగళూరు, జూన్ 10(ఆంధ్రజ్యోతి): సిలికాన్ సిటీలో మహిళలకు రక్షణ కరువైందనే ఆరోపణలు పెరిగాయి. సాయంత్రం వాకింగ్ చేస్తున్న ఇద్దరు మహిళల పట్ల బహిరంగస్థలంలోనే ఒక వ్యక్తి అనుచితంగా ప్రవర్తించిన వ్యక్తి ఎట్టకేలకు అరెస్టు అయ్యాడు. ఈనెల 6న కాక్స్‌టౌన్ ప్రాంతం మిల్టన్‌పార్క్ వద్ద మహిళల పట్ల అనుచితంగా వ్యవహరించిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు.

రాయచూరులో వీధికుక్కల స్వైరవిహారం

- మహిళలు, పిల్లలపై దాడి... తీవ్రగాయాలు
- రిమ్స్ ఆస్పత్రికి తరలింపు..



రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు

రాయచూరు, జూన్ 10(ఆంధ్రజ్యోతి): నగరంలోని గంగానివాస్, మామిడి చెరువు ట్యాంక్ బాండ్ పరిసరాలు తదితర చోట్ల వీధి కుక్కలు స్వైర విహారం చేశాయి. గుంపులు గుంపులుగా సంచరించిన వీధి కుక్కలు సోమవారం రాత్రి 10 గంటల ప్రాంతంలో మహిళలు, పిల్లల పై దాడికి దిగాయి. ఈ దాడిలో ఇష్టమొచ్చినట్లు కుక్కలు కరవడంతో 15మందికి పైగా వ్యక్తులు గాయాల పాలైయ్యారు. ఇద్దరు పిల్లలు తీవ్రంగా గాయపడగా వారిని తక్షణం జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. మరి కొంత మంది ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లగా జిల్లా ఆస్పత్రిలో మరికొందరు చికిత్స పొందుతున్నారు. కాగా వీధి కుక్కలు పిచ్చికుక్క కాటువల్లే ఇలా వింతగా ప్రవర్తిస్తు దాడికి దిగాయంటు పుకార్లు వెలవడడంతో బాధితులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. కొన్ని రోజులుగా వీధికుక్కలు రోడ్లపై సంచరిస్తు దాడులకు దిగుతున్నాయంటు మహానగరపాలిక అధికారుల దృష్టికి తెచ్చినా నియంత్రించడంలో విఫలమైయ్యారంటు బాధితులతో పాటుప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

బిహార్ కార్మికుడి మృతి

హిందూపురం, జూన్ 10(ఆంధ్రజ్యోతి): తూమకుంట పారిశ్రామికవాడలోని మీనాక్షి స్టీల్ పరిశ్రమలో పనిచేస్తున్న బిహార్‌కు చెందిన కార్మికుడు జుబ్లాల్ (30) కడుపులోకి ఇనుపకడ్డీ చొచ్చుకెళ్లి మృతిచెందినట్లు అప్‌గ్రేడ్ సీఐ అంజనేయులు తెలిపారు. బిహార్ రాష్ట్రం జమాయ్‌జిల్లా కర్మా గ్రామానికి చెందిన చోటుయాదవ్ కుమారుడు జుబ్లాల్ కొంతకాలం క్రితం వచ్చి పరిశ్రమలో పనిచేస్తున్నాడు. మంగళవారం సాయంత్రం రోలింగ్ విభాగంలో పనిచేస్తున్న సమయంలో ఇనుపకడ్డీ కడుపులోకి చొచ్చుకుపోయింది. దీంతో హిందూపురంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి అక్కడి నుంచి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అప్పటికే మృతిచెందాడని వైద్యులు తెలిపారన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు సీఐ తెలిపారు.



తుంగభద్ర నీటి మట్టం : 1633 అడుగులు

	ప్రస్తుతం	గత ఏడాది
నీటి మట్టం (అడుగులు)	1601.98	1,580.23
ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు)	4,949	4.817
ఔట్ ఫ్లో (క్యూసెక్కులు)	147	10
నీటి నిల్వ (టీఎంసీలు)	24.18	4

యువకుడిపై మొసలి దాడి

● గాయాలతో బయట పడటంతో ఊపిరి పీల్చుకున్న స్థానికులు



దాడి చేసిన మొసలి

కంప్లి, జూన్ 10(ఆంధ్రజ్యోతి): తాలుకా పరిధిలోని సన్నాపురం గ్రామంలో మంగళవారం నదిలో స్నానం చేస్తున్న యువకుడిపై మొసలి దాడి చేసింది. యువకుడు కేకలు వేయడంతో మొసలి నదిలోకి పరుగు తీసింది. వేదమూర్తి అనే యువకుడు మధ్యాహ్న సమయంలో స్నానం చేయడానికి గ్రామం పక్కనే ఉన్న తుంగభద్ర నదిలో దిగాడు. స్నానం చేస్తున్న సమయంలో ఒక్కసారి పొదల్లో ఉన్న మొసలి దాడి చేసింది. గ్రామానికి చెందిన వీరేష్ కర్రతో కొట్టడంతో మొసలి నదిలోకి వెళ్లింది. అప్పటికే వేదమూర్తి కాలికి గాయాలయ్యాయి. గమనించిన కుటుంబసభ్యులు మెరుగైన చికిత్స కోసం ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా గ్రామస్థులు నదిలో మొసళ్లు సంచరించే ప్రదేశాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని అటవీశాఖ అధికారులకు కోరారు. వేదమూర్తి క్షేమంగా బయటపడటంతో పునర్జన్మ దక్కిందంటూ స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

హెల్మెట్ ధరిస్తే ప్రాణరక్షణ : డీఎస్పీ

సిరుగుప్ప, జూన్ 10(ఆంధ్రజ్యోతి) : హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, దీంతో ప్రాణాలకు సంపూర్ణ రక్షణ సాధ్యమని డీఎస్పీసంతోష్‌చౌహాన్ తెలిపారు. మంగళవారం సిరుగుప్ప పట్టణంలో డీఎస్పీ ఆధ్వర్యంలో హెల్మెట్‌పై అవగాహన కల్పిస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు. హైస్కూలు గ్రౌండ్ నుంచి టిప్పుసుల్తాన్ సర్కిల్, బళ్లారి రోడ్డు మార్గం, సింధనూరు రోడ్డు మార్గంలో ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా సీఐ హనుమంతప్ప, టెక్కలకోట సీఐ చందనగోపాల్, ఎస్ఐ పరశురామ్, సిరిగేరి ఎస్ఐ సద్దాం హుస్సేన్, పోలీసులు పాల్గొన్నారు.

ఆశ్రయ సమితి సభ్యులకు సన్మానం

సిరుగుప్ప, జూన్ 10(ఆంధ్రజ్యోతి): ఆశ్రయ సమితి నూతన సభ్యులను ఎమ్మెల్యే బీఎం నాగరాజ సన్మానించారు. మంగళవారం సిరుగుప్ప పట్టణం నగరసభ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ఆశ్రయ సమితి సభ్యుల జాబితాను ప్రకటించింది. నూతనంగా ఎన్నికైన సభ్యులు వీరేష్, సుమిత్ర, నాగేంద్రప్ప, కిషోర్‌లను ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరసభ పరిధిలో నిరుపేదలకు ఇళ్ల స్థలాల పంపిణీపై సమావేశం చేస్తామని, ఆశ్రయ సమితి సభ్యులు ఇళ్లు లేని పేదలకు సహకరించాలని తెలిపారు. ఈ సందర్భంగా నగరసభ కమిషనర్ గురుప్రసాద్, అధ్యక్షురాలు రేణుకమ్మ, వెంకటేష్, కౌన్సిలర్లు గణేష, సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగులను ఆదుకోవడం అందరి కర్తవ్యం

● ప్రభుత్వ ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా పథకాల హామీ అధ్యక్షుడు చిదానందప్ప



దివ్యాంగులకు బ్యాటరీ సైకిళ్లు అందజేస్తున్న అధికారులు

బళ్లారి సిటీ, జూన్ 10(ఆంధ్రజ్యోతి): దివ్యాంగులను ఆదుకోవడం అందరి కర్తవ్యమని, వారికి సరైన ప్రోత్సాహకాలు అందించి ఆదరించాలని జిల్లా హామీ పథకాల అమలు అథారిటీ జిల్లాధ్యక్షుడు కేఈ చిదానందప్ప అన్నారు. కేంద్ర సామాజిక న్యాయం ,సాధికారత మంత్రిత్వ శాఖ, జిల్లాపరిపాలన, మహిళా శిశు అభివృద్ధి శాఖ, జిల్లా దివ్యాంగులు, వృద్ధుల సాధికారత శాఖ సంయుక్త ఆధ్వర్యంలో కేంద్రం యొక్క ప్రత్యేక పథకం కింద నగరంలోని డాక్టర్ జోలధరాశి దొడ్డనగౌడ రంగ మందిరంలో మంగళవారం నిర్వహించిన దివ్యాంగులకు ఉచిత పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పుట్టరాజు గవాయి, ఆయన గురువు పంచాక్షరి గవాయి వైకల్యాన్ని అధిగమించి సమాజంలో గుర్తింపు పొందారన్నారు. వారి విజయాలను ప్రేరణగా పరిగణించాలన్నారు. దివ్యాంగులు న్యూనతా భావాన్ని విడనాడి, అందరితో పాటు కృషి చేయాలన్నారు. నగరంలోని మానసిక దివ్యాంగుల పిల్లల ప్రభుత్వ రెసిడెన్సియల్ పాఠశాలలకు కొత్త భవనం నిర్మాణానికి జిల్లా కలెక్టర్ రూ. 2కోట్లు గ్రాంటు విడుదల చేశారని ,నాణ్యమైన భవనాల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. గాంధీనగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ రవిచంద్ర మాట్లాడుతూ జీవిత పోరాటంలో వైకల్యం విజయాలకు అడ్డు కారాదన్నారు. బ్యాటరీ వాహనాలను సద్వినియోగం చేసుకోవాలని, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపరాదన్నారు. జిల్లాలో 429 మంది లబ్ధిదారులకు మొత్తం 931వివిధ రకాల పరికరాలు మంజూరు చేయగా, వాటిని దశల వారీగా తాలూకా వారీగా పంపిణీ చేయనున్నారు. అదే సమయంలో ఐదుమంది లబ్ధిదారులకు లాంచనంగా పరికరాలను పంపిణీ చేశారు.

ఈసందర్భంగా జిల్లా దివ్యాంగులు, సీనియర్ సిటిజన్ సాధికారత, సంక్షేమ అధికారి గోవిందప్ప, విద్యాశాఖ అధికారి మెహబూబ్, మున్సిపల్ కార్పొరేషన్ అధికారి గురురాజ్, చిన్నసంస్థ అధిపతి ప్రభురాజ్, అనుగ్రహ సంస్థ సమర్థన్, వికలాంగులు సీనియర్ సిటిజన్ల కోసం పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థల ఆఫీస్ బేరర్లు తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధికి పరిశ్రమలు సహకరించాలి

రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి అథారిటీ చైర్మన్ ఈవీ రమణారెడ్డి



మాట్లాడుతున్న చైర్మన్ రమణారెడ్డి

బళ్లారి సిటీ, జూన్ 10(ఆంధ్రజ్యోతి): జిల్లాల్లో నిరుద్యోగులకు ఉపాధి కల్పించడానికి పరిశ్రమలు ముందుకు రావాలని, యువతలో నైపుణ్యాభివృద్ధికి సహకరించాలని కర్ణాటక నైపుణ్యాభివృద్ధి సంస్థ అథారిటీ చైర్మన్ ఈవీ రమణారెడ్డి అన్నారు. మంగళవారం సండూర్ తాలూకాలోని స్కిల్ పార్క్/ అకాడమీ ఏర్పాటుకు సంబంధించి మైనింగ్, ఉక్కు పరిశ్రమలు, వాటాదారులతో నగరంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందించడానికి పరిశ్రమ భాగస్వాములతో సంప్రదిస్తున్నామన్నారు. పరిశ్రమలు, భాగస్వాముల మధ్య అంతరాన్ని తగ్గించడానికి, ఉపాధి రంగం డిమాండ్లను తీర్చడానికి సహకారం, భాగస్వామ్యం, ఆవిష్కరణ, నైపుణ్య అభివృద్ధిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు కేవలం మార్కుల జాబితాలకే పరిమితమవుతున్నారని, నైపుణ్యశిక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. కలెక్టర్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక రంగాలు పెరిగాయని, యజమానులు నైపుణ్య విద్యను అమలు చేయాలన్నారు. భద్రత, సామర్థ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. దీనికి జిల్లా యంత్రాంగం అవసరమైన అన్ని సహకారాలను అందిస్తుందని ఆయన అన్నారు. సమావేశంలో పాల్గొన్న వివిధ కర్మాగారాల నిర్వాహకులు, భాగస్వాములు ఈ ప్రాంత యువత నైపుణ్య ఆధారిత విద్యను మరింతగా స్వీకరించాల్సిన అవసరం ఉందని తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈసందర్భంగా బెంగళూరులోని ప్రభుత్వ టూల్‌బాక్స్ శిక్షణ కేంద్రం మేనేజింగ్ డైరెక్టర్ దినేశ్ కుమార్, జిల్లాపారిశ్రామిక కేంద్రం జాయింట్ డైరెక్టర్ సోమశేఖర్, జిల్లాలోని వివిధ మైనింగ్, ఉక్కు కర్మాగారాల అధికారులు పాల్గొన్నారు.

కంగారు వద్దు.. కాపాడండిలా..!

● విపత్తులపై విద్యార్థులకు అవగాహన ● బళ్లారి మెడికల్ కాలేజీలో మాక్‌డ్రిల్ నిర్వహించిన అగ్నిమాపక సిబ్బంది



మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది



బాధితులను తరలించడంపై అవగాహన



సిబ్బందితో మాట్లాడుతున్న ఏడీసీ జుబేర్

బళ్లారి సిటీ, జూన్ 10(ఆంధ్రజ్యోతి): అగ్నిప్రమాదాలను నివారించడానికి ముందస్తు జాగ్రత్తచర్యలు తీసుకోవడం, ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులను కాపాడడంపై మెడికల్ విద్యార్థులకు అగ్నిమాపక సిబ్బంది అవగాహన కల్పించారు. మంగళవారం బళ్లారి మెడికల్ కాలేజీ ప్రాంగణంలో జిల్లా అగ్రిమాపక, అత్యవసర సేవల విభాగం మాక్ ప్రదర్శనను నిర్వహించింది. ఆసుపత్రుల్లో అగ్ని ప్రమాదాలను నివారించడంలో అనుసరించాల్సిన ముందు జాగ్రత్త చర్యలు, బాధ్యతల గురించి వైద్యులు, సిబ్బంది ,ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మహమ్మద్ జుబేర్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఎవ్వరూ గాబరా పడరాదని, ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటే సురక్షితంగా బయటపడవచ్చన్నారు. ఆసుపత్రుల్లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా అగ్నిమాపక అధికారి హనుమాన్ గౌడ పాటిల్ అన్నారు. అగ్నిమాపక చంత్రాలను సక్రమంగా ఉంచుకోవాలని, అగ్నిమాపక సిబ్బంది 24గంటలు సేవలందిస్తారు. ప్రజలు ఫోన్ నెంబర్ ఉంచుకుని వెంటనే సమాచారం అందించాలన్నారు. అగ్నిప్రమాదం జరిగిన ప్రదేశం నుంచి తరలించి ప్రథమ చికిత్స అందించడం తదితర వాటపై వారు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా వెక్టర్ ఆధారిత వ్యాధి నియంత్రణ అధికారి డాక్టర్ అబ్దుల్లా, జిల్లావిపత్తు నిర్వహణ అథారిటీ నిపుణుడు పరమేశ్, ఇతర వైద్యాధికారులు, నర్సులు, సిబ్బంది , బళ్లారి వైద్య కళాశాల పరిశోధన కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



మురికి వాడను పరిశీస్తున్న డీహెచ్ఓ రమేశ్ బాబు

కాచి వడపోసిన నీటిని తాగాలి

● ఓఆర్ఎస్ ద్రావకంతో తక్షణ శక్తి: డీహెచ్ఓ రమేశ్

బళ్లారి సిటీ, జూన్ 10(ఆంధ్రజ్యోతి): కాచి వడబోసిన నీటిని తాగితే పలు రోగాలను అరికట్టవచ్చని డీహెచ్ఓ రమేశ్ బాబు సూచించారు. మంగళవారం బళ్లారి నగరంలోని గౌతమ్ నగర్ మురికివాడ ప్రాంతాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పలు విషయాలపై స్థానికులకు అవగాహన కల్పించారు. బహిరంగ ప్రదేశాల్లో తాగునీటి వనరుల భద్రత కూడా ప్రజలకు ప్రాధాన్యమిస్తుందని, కలుషిత నీటితో వాంతులు, విరేచనాలు ప్రబలుతాయన్నారు. టైఫాయిడ్, కలరా వంటి అంటువ్యాధులను జాగ్రత్తలు పాటించి నివారించవచ్చన్నారు. ఇళ్లముందు ఉన్న డ్రైనేజీ పైపులు నేల మట్టానికి పైన ఉండేలా జాగ్రత్త వహించాలన్నారు. బహిరంగ మల, మూత్ర విసర్జనను నిషేధించాలన్నారు. రోడ్డు పక్కన తెరిచి ఉంచిన లేదా కత్తిరించిన పండ్లను తినకూడదని. భోజనానికి ముందు, తర్వాత చేతులు కడుక్కోవాలన్నారు. వాంతులు, విరేచనాలు కలిగినప్పుడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని డీ హైడ్రేషన్ పౌడర్‌ను బాధితులకు ఇవ్వాలన్నారు. కలరా నియంత్రణకు అప్రమత్తంగా ఉండాలన్నారు.

ఓఆర్ఎస్ ద్రావకం ఎంతో మేలు..

ఓఆర్ఎస్ వాటర్‌తో తక్షణ శక్తి లభిస్తుందని, వాంతులు ,విరేచనాలు అయినప్పుడు డీహైడ్రేషన్‌ను నివారించడంలో ఓఆర్ఎస్ ద్రావకం చాలా ముఖ్యమైనదన్నారు. శుభ్రమైన పాత్రలో ఒక లీటరు నీటితో ఒక ప్యాకెట్‌ను కలిపి ద్రావణాన్ని తయారు చేసి రోజులోగా రోగులకు ఇవ్వాలన్నారు. 24గంటల తర్వాత మరల దీనిని ఉపయోగించకూడదని వివరించారు. ఈసందర్భంగా గౌతమ్‌నగర్ లేఅవుట్‌లోని మాక్లినిక్ వైద్యుడు డాక్టర్ శ్యాముల్,జిల్లా విద్యాశాఖాధికారి ఈశ్వర్ దాసప్పనవర్, హెచ్ఐఓ దుర్గాప్రసాద్,యోగానంద, ఆశావర్కర్లు సాజియా, గీత, సుమిత్ర, వీరభద్ర పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ విజేత సిరిగేరి జట్టు



మొదటి బహుమతి అందుకున్న సిరిగేరి పాలన టైగర్స్ జట్టు

కంప్లి, జూన్ 10(ఆంధ్రజ్యోతి): సిరిగేరి సమీపంలోని ముద్దటనూరు గ్రామంలో తొమ్మిది రోజుల పాటు జరిగిన క్రికెట్ టోర్నమెంట్‌లో సిరిగేరి జట్టు విజయం సాధించింది. ఈ టోర్నమెంట్‌లో పాలన్న టైగర్స్‌కు మొదటి బహుమతి గెలుచుకుంది. మంగళవారం ఫైనల్ ఆటలో సిరిగేరి పాలన్న టైగర్స్ జట్టు, రుద్రపాదు ఆర్‌ఆర్‌సీ జట్టు తలపడ్డాయి. విజేత జట్టుకు ట్రోఫీతో పాటు రూ. 21 వేలు బహుమతి నిర్వాహకులు అందించారు. కార్యక్రమంలో ఛానాల్ రాఘవేంద్ర, నాగలింగనగౌడ, దురుగప్ప, లతీఫ్, మహమ్మద్ బాషా, మోహన్ కుమార్, హరీష్, హొన్నూరు, మనోజ్ పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలనే పంపిణీ చేయాలి

● వ్యవసాయ అధికారులకు ఎమ్మెల్యే శ్రీనివాస్ సూచన



రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ శ్రీనివాస్

కంప్లి, జూన్ 10(ఆంధ్రజ్యోతి): రైతులకు ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యత లేని విత్తనాలు ఇవ్వరాదని, నాణ్యమైన విత్తనాల అమ్మకాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఎమ్మెల్యే డాక్టర్ శ్రీనివాస్ అధికారులకు ఆదేశించారు. మంగళవారం కూడ్లిగి పట్టణంలోని రైతు సంపర్క కేంద్రంలో ప్రభుత్వ సబ్సిడీ పథకం కింద వర్షాకాలం కోసం రైతులకు విత్తనాలు, వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాలుకాలో మంచి ముందస్తు వర్షాలు పడుతున్నాయి. దీంతో రైతులు విత్తనాలు నాటేందుకు సిద్ధమవుతున్నారన్నారు. ప్రతి ఒక్క రైతు మార్కెట్లో విత్తనాలు కొనుగోలు చేయకుండా ప్రభుత్వం రైతు సంపర్క కేంద్రంలోనే విత్తనాలు కొనాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు రైతులు పాల్గొన్నారు.

మోదీతో దేశం బలోపేతం

● కాంగ్రెస్ అవినీతితో జనం విసుగెత్తిపోయారు: శ్రీరాములు



మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీరాములు

బళ్లారి సిటీ, జూన్ 10(ఆంధ్రజ్యోతి): మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రపంచంలో భారతదేశం బలంగా మారిందని, మోదీ పరిపాలనపై ప్రజలు విశ్వాసాన్ని పెంచుకున్నారని మాజీ మంత్రి బి.శ్రీరాములు అభిప్రాయపడ్డారు. మంగళవారం నగరంలో విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన నరేంద్ర మోదీ ప్రధాన మంత్రిగా 11సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ వల్లబాయ్ పటేల్ కృషితోనే దేశం ఐక్యంగా మారిందన్నారు. నెహ్రూ కుటుంబ వ్యక్తిగత ప్రయోజనాల కారణంగా అవినీతి పరిపాలన మొదలయ్యిందన్నారు. మోదీ రాకతో రాజకీయాల్లో కీలక మార్పులు సాధ్యమయ్యాయన్నారు. 60ఏళ్లుగా భారతదేశం బలహీనమైన దేశం.ఇప్పుడు రాజకీయ సంస్కృతి మారిపోయింది, జమ్మూ కశ్మీర్‌కు ప్రత్యేక హోదా రద్దు , తలాక్ రద్దు, వక్ఫ్ చట్టం, నోట్లరద్దు మోదీతోనే సాధ్యం అయ్యిందన్నారు. అంతరిక్ష పరిశోధనలో దేశం ముందంజలో ఉంది.క బలహీనమైన భారతదేశం బలంగా మారిందన్నారు. 17వేలకోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారన్నారు. నేడు కాంగ్రెస్ ప్రతిచోటా ఓడిపోతుంది. ప్రతిపక్షంలో కూడా దక్కని స్థితికి చేరుకుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు అధికారంలోకి ఉన్న ప్రతిచోటా నేరాలు పెరిగాయి. నెహ్రూ కటుంబం దేశ అభివృద్ధిని చూడలేదు వారు విలాసవంతమైన జీవితాన్ని ఇష్టపడ్డారు. నెహ్రూకారణంగానే భారతదేశం చైనాతో జరిగిన యుద్ధంలో ఓడిపోయిందన్నారు. చైనా ఆక్రమించిన భూబాగాన్ని వారు తిరిగి తీసుకోలేదన్నారు. మాజీ ఎమ్మెల్యేలు సోమశేఖర్‌రెడ్డి, సోమలింగప్ప, బీజేపీ జిల్లా శాఖ అధ్యక్షుడు అనిల్‌కుమార్, గురలింగనగౌడ, పార్వతి, సాదేన హిరేమఠ్, జిహేశ్వరీ, ఐనాథ్‌రెడ్డి తదితరులున్నారు.

హోసూరు జోన్

డివైడర్‌కు మరమ్మతులు ప్లీజ్..!

హోసూరు, జూన్ 10(ఆంధ్రజ్యోతి): హోసూరు సమీపంలోని టీవీఎస్ రోడ్డులోని ఆంజనేయ ఆలయం సమీపంలోని డివైడర్ పూర్తిగా దెబ్బతింది. ఇక్కడ ప్రాంతాలను గుర్తించే నేమ్‌బోర్డులు అమర్చాలని, డివైడర్ మధ్యన వీధిదీపాలు ఏర్పాటు చేసి అనుకూలం చేయాలని ప్రజలు కోరుతున్నారు. టీవీఎస్ ఫ్యాక్టరీ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు కుప్పుస్వామి మాట్లాడుతూ ప్రత్యేకించి రాత్రి వేళల్లో డివైడర్ వద్ద వీధిదీపాలు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. మలుపులు, కీలకమైన కూడళ్లలో నేమ్‌ప్లేట్‌లు ఏర్పాటు చేయాలని కోరారు. తళి, డెంకణీకోట, రాయకోట్టై మొదలైన రోడ్ల మాదిరిగానే కర్ణాటకలోని మాదిగిరి కూట్ నుంచి అత్తిబెలె వరకు ఉన్న ప్రధాన రహదారిపై కూడా సిగ్నల్‌లైట్‌లు ఏర్పాటు చేయాలని కోరారు.



దెబ్బతిన్న డివైడర్

జైన సన్యాస దీక్షకు సిద్ధమైన పారిశ్రామికవేత్త

● కులబాంధవులు,గురువుల మధ్య భారీ ఊరేగింపు



పారిశ్రామిక వేత్త దిలీప్ కుమార్

రాయచూరు, జూన్ 10(ఆంధ్రజ్యోతి): నగరానికి చెందిన సీనియర్ పారిశ్రామిక వేత్త ఒకరు జైన మతానికి సంబంధించి సన్యాస దీక్ష స్వీకరించేందుకు సిద్ధమైయ్యారు. ఈ విషయాన్ని ఇటీవలే ఆయన ప్రకటించడంతో మతపెద్దలు, గురువుల సమక్షంలో వేలాదిగా తరలివచ్చిన జైన మతస్తులు మంగళవారం పారిశ్రామికవేత్త దిలీప్‌కుమార్‌ను భారీ రథంతో ఊరేగించారు. నగరంలోని ప్రధాన రోడ్డు కూడళ్ల ద్వార పారిశ్రామిక వేత్తను ఊరేగించి ఆయనకు శుభకాంక్షలు తెలిపారు. పౌర్ణమి 11వ తేదీ ఉదయం స్థానిక రైత భవన్‌లో ఆయన సన్యాస దీక్ష స్వీకరించనున్నట్లు ప్రకటించారు. ఎం ఫార్మసీలో గోల్డ్ మెడల్ సాధించిన దిలీప్ కుమార్ పారిశ్రామిక వేత్తగా స్థిరపడి అమెరికా తదితర దేశాల్లోను పరిశ్రమలు ఏర్పాటు చేస్తూ అనేక మందికి ఉపాధి అవకాశాలు కల్పించి చివరిగా జైనమతం ఆచారం ప్రకారం సన్యాసం స్వీకరించేందుకు సిద్ధపడ్డారు.

రూ.44 లక్షల పనులకు ఎమ్మెల్యే భూమిపూజ



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే వై ప్రకాశ్

హోసూరు, జూన్ 10(ఆంధ్రజ్యోతి): హోసూరు సమీపంలోని వివిధ ప్రాజెక్టులకు ఎమ్మెల్యే వై ప్రకాశ్ భూమిపూజ చేశారు. హోసూరు నియోజకవర్గంలోని ఇచాంకూర్ పంచాయతీలో ఆల్ విలేజ్ అన్న పునరుజ్జీవనం పథకం కింద సిమెంట్ రోడ్డు, అంగన్‌వాడీ కేంద్రం, కూసనపల్లిలో సిమెంటు రోడ్డు, సొక్కనాథపురంలో సిమెంటు రోడ్డు, ఎలువపల్లి ఆది ద్రావిడర్ కాలనీలో సిమెంటు రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. ఇలా 44.72 లక్షల విలువైన పలు ప్రాజెక్టు పనులను ప్రారంభించినట్టు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి గజేంద్రమూర్తి, సంపత్‌కుమార్, రమేశ్, శీనప్ప, రాజప్ప, శివకుమార్ పాల్గొన్నారు.

అలరించిన 'దుర్యోధన వధ' ప్రదర్శన

హోసూరు, జూన్ 10(ఆంధ్రజ్యోతి): కృష్ణగిరి సమీపంలోని ఓరప్పం గ్రామంలో 500 సంవత్సరాల పురాతన ద్రౌపదిదేవి అమ్మవారి ఆలయంలో దుర్యోధన వధ నిర్వహించారు. ఏటా ఓరప్పం, చిన్న ఓరప్పం, నాగనపల్లి, సుండంపట్టి, చిన్నసుండంపట్టి గ్రామస్థుల సంయుక్త ఆధ్వర్యంలో అగ్నిగుం ప్రవేశం, వసంత మహోత్సం నిర్వహిస్తారు. జెండా ఎగురవేసి ఉత్సవాన్ని ప్రారంభించారు. ధర్మపురి జిల్లా పెరియమరియమ్మన్ నాటక బృందం ప్రతిరోజూ ద్రౌపదీ కల్యాణం, అర్జున తపస్సు తదితర పౌరాణిక నాటకాలను ప్రదర్శించారు. 18 రోజుల ఉత్సవంలో చివరి రోజు మంగళవారం దుర్యోధన వధ నిర్వహించారు. సుమారు 30 అడుగుల పొడవైన మట్టి దుర్యోధనుడి బొమ్మ చేసి వధ నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



దుర్యోధన వధ ప్రదర్శనలో గ్రామస్థులు